వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 14 , నవంబర్ 2024 | 16 పేజీలు



## రహదారి ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి..



16లో.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

# ఎన్నికలలు కంటున్న నాయకులు



2 లో..

- సై అంటున్న రాజకీయ పార్టీలు
- అధికార పార్టీకే మొగ్గు..
- బీ ఆర్ ఎస్ ఓటమి 2శాతమే...
- బీ జె పి,వామపక్షాల పాత్ర..

ప్రభాత వార్త : హన్మకొండ బ్యూరో: డిసెంబర్ మాసంలో పంచాయితీ ఎన్నికల కోసం రాజకీయ నాయకులు ఎన్ని..కలలు కంటున్నారో.. సమరానికి సై అంటున్న రాజకీయ పార్టీలు. ఒక వైపు కుల గణన లెక్కల్లో అధికారులు తలా మునికలై తలలు పట్టుకుంటున్నారు.మరో వైపు రాజకీయ నాయకులు ఎలెక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల కోసం ఎదురు చూస్తున్నారు. నవంబరు నెల చివరి వారంలో కులగణన పూర్తి అయితేనే ఎన్నికలు అని ప్రభుత్వ ప్రతినిధులు అంటున్నారు. అధికారులు మాత్రం ఇది సాధ్యం కాదని అంటున్నారు. కుల గణన కు ప్రభుత్వ అధికారులు ప్రజల నుంచి వస్తున్న ప్రతి దాడులు ఎదుర్కొనలేక పోతున్నారు..

## కూలిపోయే భవనాలకు కలర్ ఫుల్ రంగులు

- ప్రధాన రహదారిలో 80ఏండ్ల నాటి పాత భవనాలు
- ప్రమాదవశాత్తు కూలిపోతే అపార ప్రాణ..ఆస్తి నష్టం తప్పదు
- పాత భవనాలను గుర్తించడంలో బల్దియా విఫలం
- గుర్తించిన వాటికి నోటీసులు
- హెచ్చరికతో సరిపెడుతున్న టౌన్ ప్లానింగ్
- నోటీసుల జారీతో.. స్థానిక నేతలకు అధికారులకు పండుగ



9లో..



2లో..

## ఎస్సి,ఎస్టి సబ్‌ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి

ప్రతి మూడు నెలలకు ఒకసారి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించాలి

రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మహబూబాబాద్,ప్రభాతవార్త: ప్రభుత్వ నిబంధనల మేరకు ఎస్సి,ఎస్టి సబ్‌ప్లాన్ నిధులను వారికే కేటాయించాలని రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో వారు పాల్గొని మొదటగా ప్రజాకవి కవి కాళోజి వర్ధంతి సందర్భంగా కాళోజి, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని విభాగాల్లో ఆర్ఓఆర్ పాటిస్తూ ఉద్యోగుల పదోన్నతులు, నియామకాలు చేపట్టాలన్నారు. ఎస్సి,ఎస్టి కేసుల విషయంలో 15రోజుల్లో పరిష్కరించి నివేదిక అందజేయాలన్నారు. జిల్లాలో దళితుల భూసమస్యకు సంబందించి వారం రోజుల్లో నివేదిక అందజేయాలన్నారు.

## కందికొండ జాతరలో వైద్యసేవలు అందించాలి

### డియంహెచ్‌వో మురళీధర్



16లో..

కురవి,నవంబర్13,ప్రభాతవార్త: కందికొండ జాతరలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. బుధవారం డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ ప్రమీల, స్థానిక వైద్యాధికారి విరాజితతో..

# ఎస్సీ,ఎస్టి సబ్‌ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి

మొదటిపేజీ తరువాయి

ప్రతి మూడు నెలలకు ఒకసారి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించాలన్నారు. ప్రతినెల చివరివారంలో సివిల్‌రైట్స్‌డే నిర్వహించాలని కలెక్టర్‌కు సూచించారు. సివిల్ రైట్స్‌డే అవగాహన కార్యక్రమంలో భాగంగా భూసమస్యలు, మూఢనమ్మకాలు తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్సి,ఎస్టి కేసుల బాధితులకు పరిహారం అందేవిధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. అదేవిధంగా వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఎస్సి,ఎస్టి స్టడిసర్కిల్‌లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఎస్సి, ఎస్టిల సమస్యలను ఓపిగా వినాలన్నారు. అట్రాసిటి కేసులు పెండింగ్‌లో ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో యువత మాధకద్రవ్యాలకు బానిస కాకుండా చదువుపై ఆసక్తి కలిగేందుకు అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమల శాఖ పెండింగ్‌లో ఉన్న పథకాల అమలు కోసం పెండింగ్ ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.1000 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్‌లు మాట్లాడుతూ జిల్లాలో నమోదైన కేసులపై తహశీల్దార్ల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని వాటిపై 15రోజుల్లో సమగ్ర నివేదికను కమిషన్‌కు అందజేస్తామన్నారు. జిల్లాస్థాయిలో వసతిగృహాల నిర్వహణ, విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబందించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**ఎస్సి,ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుగులోతు కిషన్‌నాయక్:**

మహబూబాబాద్ జిల్లా ఏర్పాడ్డాక ప్రభుత్వ భవనాల కోసం స్థానిక బాబునాయక్ తండాకు చెందిన గిరిజనుల భూములను గత ప్రభుత్వం లాక్కున్నారని గుగులోతు కిషన్‌నాయక్ ఆరోపించారు. ఎస్సి,ఎస్టి సబ్‌ప్లాన్ నిధులు సక్రమంగా అందేవిధంగా చూడాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కొరకు బాబునాయక్‌తండా వాసుల భూములనే లాక్కుంటున్నారని మండిపడ్డారు. మహబూబాబాద్ పరిసర ప్రాంతంలో వేలాది ఏకరాల ప్రభుత్వ భూమి ఉండగా కేవలం వ్యవసాయం మీద ఆధారపడ్డ గిరిజనుల భూములను లాక్కోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలని వారు కమిషనర్‌ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్స‌వ్‌టోప్పో, అధనపు ఎస్పి చెన్నయ్య, జెడ్పిసీఈవో పురుషోత్తం, ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబునాయక్, లక్ష్మినారాయణ, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నర్సయ్య, సంజీవరావు, సుధాకర్, అశోక్‌కుమార్, డిఆర్డివో మధుసూదన్‌రాజు, ఎస్సి కార్పోరేషన్ ఈడి నర్సింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, డిఎంసి విజయ, ఆయాశాఖల అధికారులు, తహశీల్దార్లు, ఎస్సి,ఎస్టి కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# ఎన్నికలలు కంటున్న నాయకులు

మొదటిపేజీ తరువాయి

**అధికార పార్టీకే మొగ్గు..**

రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారం లో ఉంది. ఈ సారి కాంగ్రెస్ తరుపున అవకాశం దొరికి అభ్యర్థిగా గెలిచే అవకాశం ఉన్నపటికీ కొంత సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం దగ్గర పడ్డా హామీలు అమలు చేయడం లేదని గ్రామాలలో చర్చ జరుగుతుంది.పార్టీలో అంతర్గత కుమ్ములాటలు గ్రామాలలో ఎక్కువగా ఉంటాయి.దాంతో కాంగ్రెస్ తరుపున అవకాశం దొరికి పోటీ చేయాలన్న కొంత సందిగ్ధం నెలకొంది.ఎవరు ఎపుడు మారుతారో అన్న సందేహాలు గ్రామాలలో బలంగా ఉన్నాయి. ఏకంగా ముఖ్య మంత్రులే మారుతారని గుస గుస గుసలు కూడా నడుస్తుంది. కాంగ్రెస్ పార్టీ టికెట్ వచ్చిన ఎలక్షన్ కమిషన్ ఇచ్చే గుర్తు పైన పోటీ చేయవలసి ఉంటుంది.దాని వల్ల కొంత అభ్యర్థి నడవడిక పైన అదర పడి ఎన్నికల ఫలితాలు ఉంటాయి అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**బి ఆర్ ఎస్ ఓటమి 2శాతమే...**

గత ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ కేవలం 2శాతం ఓట్ల మెజారిటీతో రాక ఒడి పోయినట్టు చెపుతున్నారు.గ్రామాల్లో బీ ఆర్ ఎస్ కు మంచి పట్టు వుందని బీ ఆర్ ఎస్ శ్రేణులు అభిమానులు భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ విజయ ఖాయం అని అంటున్నారు.దీంతో ఓటర్లు లో సందిగ్ధం నెలకొంది .కాంగ్రెస్ పార్టీ లో అంతర్గత కొట్లాట వల్ల బీ ఆర్ ఎస్ కు మేలు అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

**బి జె పి,వామపక్షాల పాత్ర..**

బి జె పి, వామపక్షాల పాత్ర గ్రామాలలో బలంగా లేనప్పటికీ వారి పొత్తుతో ఫలితాలు తలక్రిందులు అయ్యే అవకాశం ఉంది. ప్రధాన పార్టీల మధ్య పోటీ వున్నప్పటికీ అక్కడ బీ జె పీ,వామ పక్షాలు మద్దతు లభిస్తే ఏ పార్టీ అయినా గెలవడం సులభం. ఏది ఏమైనా డిసెంబర్ మాసంలో పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నాయకుల ఉవ్విర్లు వూరుతున్నారు. గెలుపు ,ఓటములు పక్కన పెడితే ఓటర్లు మాత్రం ఇప్పటి నుండే మత్తులో మునిగి తేలుతున్నరు.

# అర్బన్ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

**ఖమ్మం నవంబర్ 13, ప్రభాతవార్త:**



ఖమ్మంలోని మామిళ్ళగూడెం అర్బన్ హెల్త్ సెంటర్ ను డి ఎం అండ్ హెచ్ వో డాక్టర్ కళావతి భాయి బుధవారం తనిఖీ చేశారు . హెల్త్ సెంటర్ లో ఆరోగ్య సేవలను, ఫార్మసీ, ల్యాబ్ , వాక్సిన్ లను పరిశీలించి, ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే క్రమంలో నిర్లక్ష్యం వహించరాదనీ అలాగే రోగులను ఆప్యాయత తో చూసి సరైన పరీక్షలు, చికిత్సలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా మాతా శిశు సంక్షేమం, అసంక్రమణ వ్యాధులు నియంత్రించే కార్యక్రమం, చిన్న పిల్లలు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాల సేవలు ప్రజలకు అందించాలని, అందించిన సేవలను ఎప్పటికప్పుడు బీలీశీ లో అప్ డేట్ చేయాలని సూచించారు. తదనంతరం ఎదులాపురం హెల్త్ సబ్ సెంటర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఇమ్యూనైజషన్ కార్యక్రమాన్ని పరిశీలించి, రిజిస్టర్లను తనిఖీ చేశారు, వాక్సిన్ కోల్డ్ చైన్ మెయింటైన్ చూసారు. అందిస్తున్న సేవలను స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు అందిస్తున్న డైట్ ను పరిశీలించి, పిల్లలు పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాగే వారికీ అందిస్తున్న డైట్, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం గురించి స్థానిక తివిలీ సహకారం తీసుకొని సేవలు అందించే క్రమంలో సహకారన్ని అందించాలని చెప్పారు.

# విశ్రాంత పోలీసులు తరచూ స్నేహితుల్ని కలవండి

**క్రైమ్ ఖమ్మం నవంబర్ 13 ప్రభాతవార్త :**

విశ్రాంత పోలీసులు తరచు స్నేహితులను కలిసి ఖాళీ సమయంలో ఏదైనా వ్యాపకం పెట్టుకోవాలని ప్రముఖవైద్యులు డాక్టర్ పేర్ల అర్సతేజ్ సూచించారు నగరంలోని స్తంభాద్రి హాస్పిటల్లో విశ్రాంత పోలీసులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు గుండె వైద్య పరీక్షలు నిర్వహించి గుండె బలంగా ఉంచుకోవాలని సూచనలు చేశారు ఉద్యోగ విరమణ అనంతరం ప్రతి ఒక్కరు నడక సాధన తో పాటు నడవలేని వారు యోగా చేస్తే మంచిదని హీతవు పలికారు కనీసం ఏడు గంటల పాటు నిద్ర ఆవశ్యకతను వివరిస్తూ పెరుగుతున్న వయసు రీత్యా జాగర్తలు ఊహించాలని కోరారు అనంతరం ఉచిత సర్వీస్ సేవలందించిన డాక్టర్ హర్ష తేజను అభినందించారు విప్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఆర్ రాధాకృష్ణమూర్తి కార్యదర్శి ఆర్ వెంకటనారాయణ సంఘ నాయకులు కే సంజీవరావు కే ప్రసాద్ రావు ఎన్ వి జి కే ప్రసాద్ ఎన్ కృష్ణ పోలీసు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు

# అనాధ శవాలకు అన్నీ తానైన అన్నం శ్రీనివాస్

**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 13, ప్రభాత వార్త:**

ఎందరో మతిస్థిమితం లేని అనాథలను చేరదీసి తాను అండగా ఉన్నాను అంటూ భరోసా కల్పిస్తున్న వ్యక్తి అన్నం అన్నం శ్రీనివాస్.బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి ఉంటూ అనాథలకు సేవ చేసే దృక్పదాన్ని అలవర్చుకున్నట్లు అన్నం శ్రీనివాస్ ప్రభాత వార్తకు తెలిపారు. చిన్నప్పటినుండి సేవా కార్యక్రమాలు అలవర్చుకున్నట్లు పేర్కొన్నారు.తమ బంధువులు,తోటి స్నేహితులు సైతం ఆనాడు అనాథలం చేరదీస్తూ. స్నానాలు చేయడం, గాయాలకు ప్రథమ శిక్ష చేయడం వంటివి చూసి తనను అసహ్యించుకునే వారని అన్నారు. ఈనాడు 150 మంది అనాథలకు ఆశ్రయము కల్పిస్తూ ఎందరో దాతలు సహకారంతో ముందుకెళ్తున్న తనని చూసి ఆనాడు అసహ్యించుకున్న వారే నేడు స్వాగతించడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ప్రభాత వార్త కు తెలిపారు. కరోనా సమయంలో అందరూ ఉండి శవాన్ని తాకవి సమయంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనాథ సేవలతో పాటు, అందరూ ఉండి,దహన సంస్కారాలు లేనివారికి ఖననం చేసిన మహోన్నత వ్యక్తి అన్నం శ్రీనివాస్.

**– అనాథ శవాలకు అన్ని తానైనా అన్నం....**

ఎవరూ లేని ఎందరో అనాథలకు ఆశ్రయం కల్పించడమే కాకుండా, గుర్తు తెలియని వ్యక్తులు మరణించినప్పుడు వారి శవాలను భద్రపరిచి



ఆచూకీ తెలిసిన తర్వాత వారిని శవాలను కుటుంబీకులకు అప్పజెప్పడం ఆయన నైజం. బుధవారం ఖమ్మం రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం మొదటి ప్లాట్ఫామ్ వద్ద బెంచ్ మీద పడుకుని అలాగే చనిపోయాడు అతని వద్ద ఇలాంటి ఆధారాలు లేవు, జీఆర్పి హెడ్ కానిస్టేబుల్ కర్రి శ్రీనివాసరావు సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘటన స్థలానికి చేరుకొని రైల్వే పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని మార్చురీకి తరలించి భద్రపరిచారు. ఇలాంటి అనాథలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరి దీంట్లో దొరకదని అన్నం పేర్కొంటున్నారు.

# 19వ డివిజన్‌లో కుటుంబ సమగ్ర సర్వేను ప్రారంభించిన కార్పొరేటర్

**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 13, ప్రభాతవార్త:-**

ఖమ్మం నగరంలోని 19వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సర్వేలో అంగన్వాడీ టీచర్స్ ఎస్.జ్యోతి, డి.లలిత కుమారి, ఆర్పీలు టి.అరుంధతి, ఆర్.కళ్యాణి, కృష్ణవేణి మరియు తదితరులు పాల్గొన్నారు.ఈ రోజు 19వ డివిజన్ అల్లిపురం మెయిన్ రోడ్డు మీద గ్రానైట్ డస్టు పడటం వలన గాలికి కళ్ళల్లోకి డస్ట్ వెళ్లి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని 19వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ వాటర్ ట్యాంకర్ సాయంతో నీళ్లు జల్లించి శుభ్రం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ జవాన్ నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాళోజీ వర్ధంతి వేడుక

ఇనుగుర్తి,నవంబర్ 13, (ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పెద్దబస్టాండ్ సెంటర్లో ప్రజాకవి కాళోజీ నారాయణరావు వర్ధంతి వేడుకలు పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించి,కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో బేతుమల్ల కొంరయ్య,చిన్నాల కట్టయ్య,పింగిలి శ్రీనివాస్,హరిచంద్ నాయక్,నాగెల్లి సుధీర్,గండు నాగన్న,పప్పుల వెంకన్న,బానోతు రామన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

అశ్వాపురం, నవంబర్ 13, (ప్రభాతవార్త.



మాదకద్రవ్యాల వినియోగ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల,యువత బాధ్యతాయుత సహకారం ఎంతో అవసరం అని,మాదక ద్రవ్యాల వ్యాప్తిని నిర్మూలించి భావితరాలకు డ్రగ్స్ రహిత సమాజాన్ని అందించాలని అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో పటిష్టంగా యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని.ఆదేవిధంగా పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాలు తీసుకోవడం వలన వ్యక్తి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఎక్కువ ఉంటుందని,మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని కోరారు. డ్రగ్స్ పదార్థాల అమ్మకం,వినియోగం,వ్యాప్తిని అరికట్టె నేపథ్యంలో యువత తమకు సమాచారం ఇస్తే డ్రగ్స్ ను కంట్రోల్ చేసి మంచి సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. అనంతరం కళాశాల నుండి అశ్వాపురం ప్రధాన కూడలి వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పాఠశాలలలో, కళాశాలల్లో విద్యార్థులకు,యువతకు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులపై దాడి బిఆర్ఎస్ గుండాల పనే

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల

ప్రభాతవార్త పినపాక, నవంబర్,13.

వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్,అధికారులపై జరిగిన దాడి వెనుక బిఆర్ఎస్ అరాచక శక్తుల హస్తం వుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గోడిశాల రామనాథం అన్నారు.ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సోషల్ మీడియా సాక్షిగా చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ని ప్రజలు ఓడించిన ఆ నాయకులకు బుద్ది రాలేదు అన్నారు. రాజకీయాలలో ఉన్న వాళ్ళు హుందాగా మాట్లాడాలన్నారు. నాడు ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా రేగా కాంతారావు జిల్లాలో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ పార్టీ గెలవనివ్వనని ప్రగల్బాలు పలికిన ఆయన సీటు నే 35 వేల మెజారిటీతో గెలిచిన ఘనత స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ అని మర్చిపోవద్దు అని గుర్తు చేశారు.గతంలో అధికారంలో ఉన్నప్పుడు చేసిన శభాదాలు ఎమయ్యాయి అని అన్నారు.ఇకనైనా గౌరవప్రద రాజకీయాలు చేయాలని సూచించారు. వికారాబాద్ లో బిఆర్ ఎస్ పార్టీ ప్రేరేపించిన వారి అనుచరుల ముసుగులో ఉన్న గూండాలను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస రెడ్డి,బండారు సాంబశివరావు, స్వాతంత్ర రెడ్డి, పాయం అప్పారావు, పాడి హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

### -మణుగూరు పట్టణంలో మోటర్‌సైకిల్ ర్యాలీ

### - పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:



నేడు మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడారు. తొలుత మణుగూరు పట్టణంలోని తెలంగాణ భవన్ నుంచి సురక్షా బస్టాండ్ వరకు అక్కడ నుంచి సాయిబాబా టెంపుల్ వరకు అక్కడ నుంచి పద్మశాలి భవన్ వరకు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. మణుగూరు మండల కేంద్రంలోని పద్మశాలి భవన్ నందు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో భాగంగా తెలంగాణ తల్లి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, కొమరం భీం, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలవేసి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యచరణ, అధికార కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రజలను పర్చుతూ అలుపెరుగని పోరాటం, పార్టీ అనుబంధ సంఘాలు, గ్రామ కమిటీల ఏర్పాటు, స్థానిక సంస్థల ఎన్నికల ఎజెండా తదితర అంశాలపైన సమావేశంలో చర్చ జరుగనున్నట్లు ఆయన తెలిపారు.

## పప్పుల జాన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:



మణుగూరు మండల పీవీకాలనీలో బుధవారం మాజీ సింగరేణి ఉద్యోగి, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పుల జాన్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం పరామర్శించారు. ఇటీవల పప్పుల జాన్ కూతురు ఇందుప్రియ ఆనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే పాయం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్‌రెడ్డి, గౌస్‌పాషా, రహీంపాషా తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో బీసీల ఐక్య వేదిక సదస్సు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:



మణుగూరు మండల కేంద్రంలో బుధవారం బీసీల ఐక్యవేదిక సదస్సును నిర్వహించారు. అందరూ కలిసి తమ హక్కుల కోసం పోరాడుదామని, అన్నింటా బీసీల సత్తా చాటుదామని పిలుపు నిచ్చారు. అనంతరం నూతన అడహక్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన బీసీల ఐక్య వేదిక కన్వీనర్‌గా వీరంకి వెంకట్రావుగౌడ్, కో కన్వీనర్లుగా శ్రీరాముల పెద్దులు, నాగారపు సతీష్‌లతో పాటు 20 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. డాక్టర్ దున్నా సమ్మయ్య, వలసాల వెంకటరామారావు, జి. వెంకటేశ్వర్లు, సోమేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో వాలీబాల్ పోటీలు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:

మణుగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో బుధవారం భగవాన్ బిర్సాముండా జయంతి సందర్భంగా వనవాసి కల్యాణ్ పరిషత్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలను మణుగూరు డిప్యూటీ తహసీల్దార్ ఎస్. కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుంజా నర్సింహారావు, రామారావు, కుంజా రామకృష్ణ, మధుసుదన్, భిక్షపతి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అడ్డుకుంటే కఠిన చర్యలు : తహశీల్దార్ నాగరాజు

నర్సింహులపేట,నవంబర్ 13,(ప్రభాతవార్త



అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికై విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిని అడ్డుకుని నిలువరించడం,సిబ్బందిపై దాడులు జరుపడం మంచి పద్ధతికాదని, చట్టాన్ని గౌరవించాలని తహశీల్దార్ నాగరాజు హెచ్చరించారు. బుధవారం మండలంలోని కొంన్యలదేవిపల్లి ఆకేరువాగు ప్రాంతంలో ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కార్యాల యానికి తరలించి సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చట్టాన్ని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, అక్రమ ఇసుక రవాణాను నిరోధించడానికి కందకాలు తీస్తున్నట్లు తెలిపారు.

## వివాహ వేడుకలో సీనియర్ నాయకులు

దంతాలపల్లి,నవంబర్ 13,(ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం బొమ్మకల్ గ్రామం కండియా తండాకు చెందిన ధరావత్ సాయిరాం,స్వాతి పెండ్లి వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొర్నకల్ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ సహోదరుడు జాటోతు నెహ్రూనాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. జాటోతు సాయి క్రిష్ణ,వెంకన్న,శ్రీనివాస్,మిడుతపల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఎంగా సంగా ఉపేందర్

దంతాలపల్లి,నవంబర్ 13, (ప్రభాతవార్త



మండల స్వయం కృషి సమాఖ్య నూతన ఏపిఎంగా సంగా ఉపేందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు మండల ఏపిఎంగా విధులు నిర్వర్తించిన దివాకర్‌రాయ్ డిఆర్‌డిఏ హెడ్‌క్వాటర్‌కు బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా సంగా ఉపేందర్ మాట్లాడుతూ...స్వయం కృషి సమాఖ్య సంఘాలకు అందుబాటులో ఉండి,మహిళా సంఘాల ఆర్ధిక అభ్యున్నతికి పాటుపడ్తామన్నారు.

## ఎండలో ఆరబోసిన వడ్లు దొంగిలింపు

### పోలీస్‌స్టేషన్లో పిర్యాదు

ఇనుగుర్తి,నవంబర్ 13, (ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన కమ్మనబోయిన బిక్షం పండించిన పొలంలోని వడ్లు కోతకోసి లాలు తండవైపు ఉన్న పోలంలో ఆరబోసిన వడ్లను గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి 14బస్తాలను తాను తిండిగింజలకోసం ఆరబెట్టుకున్న వడ్లను దొంగిలించినట్లు భోరునా విలపిస్తూ తెలిపారు.కాగ ఈ విషయంపై పోలీస్‌స్టేషన్లో పిర్యాదు చేసినట్లు బాదితుడు తెలిపారు.

## ప్రమాధకరంగా రోడ్డు మూలమలుపు

ఇనుగుర్తి,నవంబర్ 13, (ప్రభాతవార్త



మండల కేంద్రం నుండి అన్నారం వెళ్లే మార్గంలోని గుంటి చెరువు సమీపంలో రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురై ప్రమాధకరంగా మారింది.ఇటీవల మహబాద్ ఎమ్మెల్యే డా.మురళినాయక్ సందర్శించి మరమ్మత్తు పనులు చేపిస్తామని చెప్పి మర్చిపోయారని మండల ప్రజలు మరోసారి గుర్తుకు చేస్తున్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రమాదాలు జరుగకముందే జాగ్రత్తలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.




# క్షుద్ర పూజలు, మూఢనమ్మకాలను నమ్మవద్దు

**కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

*కాటారం, నవంబర్ 13, ప్రభాతవార్త*

క్షుద్ర పూజలు, మూఢనమ్మకాలను నమ్మవద్దని కాటారం సబ్ డివిజన్ లోని గ్రామాల ప్రజలకు కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి బుధవారం సూచించారు. ఇటీవల గతకొంత కాలంగా కాటారం సబ్ డివిజన్ లోని కొన్ని గ్రామాల్లో గల ప్రతి మూడురోడ్ల కూడళ్ళలో రాత్రి సమయాల్లో ముగ్గులువేసి పసుపు, కుంకుమలు కలిపిన అన్నం ముద్దలు, నల్లకోడి, ఏదుకోడి, కొడిగుడ్లు, నిమ్మకాయలు మరియు వండిన మాంసంలాంటి వస్తువులను పెడుతూ అమాయక ప్రజలను భయందోలనలకు గురిచేస్తున్నారని అలాంటి వ్యక్తులపైన కటినమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. అంతేకాక అనారోగ్యంతో ఉన్న ప్రజలను మోసపూరిత మాటలతో నమ్మించి, వారికి క్షుద్ర పూజలుచేసి వారి అనారోగ్యాన్ని గాని, ఆర్థిక, మానసిక బాధలను దూరంచేస్తామని అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పుతూ, సులభంగా డబ్బులు సంపాదించే ఆలోచనతో కొందరు వ్యక్తులు గ్రామాల్లో క్షుద్రపుజలు చేస్తున్నట్టుగా, అక్రమ జీవనోపాధిని ఎంచుకొని వారి పబ్బం గడుపుకుంటూ గ్రామాల్లోని



అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వేధిస్తున్నారని సమాచారం ఉందని అన్నారు. అలాంటి వ్యక్తులను నమ్మి, వారి మాయ మాటలకూ మోసపోవద్దని ప్రజలకు సూచించారు. అలాంటి వ్యక్తులను గురించి సరైన సాక్ష్యాధారాలతో పోలీసులకు పిర్యాదు చేసినట్లైతే వారిపైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి తెలిపారు. అంతేకాక అలాంటి వారిని ప్రోత్సహించుతున్న లేదా అనుసరించుతున్న వ్యక్తుల పైన కుడా చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు. ఇటివల మహదేవపూర్ మండలంలో జరిగిన రెండు క్షుద్రపూజలకు సంబందించిన సంఘటనల్లో నిందితులపై కేసులు నమోదుచేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజలందరూ కూడా శాస్త్రీయమైన ఆలోచనలతో ఉండాలని ఏమైన శారీరక మానసికపరమైన అనారోగ్య సమస్యలు ఉంటే ధైర్యంగా దగ్గర్లోని ఆసుపత్రిలో చూపించుకోవాలని, ఒకవేళ అక్కడ తగ్గకపోతే పెద్ద స్థాయి ఆసుపత్రిలో మాత్రమే చూపించుకోవాలని, అలాకాక ప్రజలు క్షుద్ర పూజలకొరకు క్షుద్ర పూజారులను సంప్రదించవద్దు అని, వారి వల్ల ఎలాంటి అనారోగ్యాలు తగ్గవని, పైగా అలాంటి వారి మాటలు నమ్మి ఆర్థికంగా నష్టపోయి, శారీరకంగా అనారోగ్యాన్ని పెంచుకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించినారు.

## నేడు పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*కాటారం, నవంబర్ 13, ప్రభాతవార్త*

నేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారేపల్లి(కె) ద్వారా శంకరంపల్లి కొనుగోలు కేంద్రాన్ని ఉదయం 10:30 గంటలకు మరియు రేగులగూడెం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని 11:00 గంటలకు సొసైటీ అధ్యక్షులు తోటపల్లి ప్రశాంత్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగనున్నట్లు సొసైటీ సీఈవో ఎడ్ల సతీష్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున పిఎసిఎస్ పాలకవర్గ సభ్యులు, రైతులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పున్నం కీర్తనను అభినందించిన ఉపాధ్యాయ బృందం

*కాటారం, నవంబర్ 13, ప్రభాతవార్త*



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన కథల పోటీలలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఒడిపిలవంచలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పున్నం కీర్తన రాసిన "అక్కా చెల్లెళ్ళు"అనే కథ ప్రత్యేక ప్రశంస బహుమతికి ఎంపికైనట్లు ఉపాధ్యాయ బృందం బుధవారం తెలిపింది. ఈ బహుమతిని రేపు అనగా ఈ నెల15వ తేదిన తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాద్ లో నిర్వహించె కార్యక్రమంలో అందుకోనున్నట్లు తెలిపారు. విద్యార్థిని పున్నం కీర్తనను, ఇందుకు కృషి చేసిన తెలుగు ఉపాధ్యాయులు నల్లగొండ సురేశ్ గారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగ లక్ష్మయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, తోకల లక్ష్మయ్య, సతీష్, క్రిష్ణవేణి, డా. మధు, పుష్పలీల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్యక్షులుగా బెల్లంపల్లి సురేష్ మాదిగ నియామకం

*కాటారం(మహాదేవపూర్), నవంబర్ 13, ప్రభాతవార్త*



ఎమ్మార్పీఎస్ మహదేవపూర్ మండల నూతన అధ్యక్షునిగా బెల్లంపల్లి సురేష్ మాదిగ నియమకమైనట్లు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. మందకృష్ణ ఆదేశాల మేరకు నూతన కమిటీల నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహాదేవపూర్ మండలంలో బెల్లంపల్లి సురేష్ మాదిగ మండల ఉపాధ్యక్షులుగా కొయ్యల భాస్కర్, కార్యదర్శిగా తుడిచర్ల బాలమల్లు, ప్రధాన కార్యదర్శిగా లింగాల నిఖిల్ లను ప్రకటించడం జరిగిందని అన్నారు. ముఖ్య అతిథిగా మంద కుమార్ హాజరై మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం తీరును తీవ్రంగా విమర్శించి, వర్గీకరణ విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్న ఆలస్యంపై మండిపడ్డారు. వర్గీకరణ చెయ్యకపోతే రాష్ట్రం అగ్నిగుండమతుందని హెచ్చరించారు. మండల నియమాకానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు అంబాల చంద్రమోళి మాట్లాడుతూ..గౌరవ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీని వేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం తీరు మాల వర్గానికి కొమ్ము కాస్తున్నారని, ఇలా చేస్తే కోరుకునేది లేదని, ఇప్పటికైనా తక్షణమే వర్గీకరణ చేయాల్సిందేనని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకపోతే, పార్టీ భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే రోజులు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొలిటి బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బిక్షపతి మాదిగ, ఎం ఎస్ పి జాతీయ నాయకులు వేల్పుల సురన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షులు డోర్నల్ రాజేందర్, ఎంఎస్పి నాయకులు బిక్షపతి, నోముల శీను, సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య, లింగాల సమ్మయ్య, మంచినీళ్ళ దుర్గయ్య, తూడిచెర్ల దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల వ్యవసాయ అధికారి

**శాలువా తో సన్మానించిన ఫర్టిలైజర్స్ డీలర్స్**

*మల్హర్ రావు, ప్రభాతవార్త*



మండల నూతన వ్యవసాయ అధికారిగా శ్రీజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల ఫర్టిలైజర్స్ డీలర్స్ శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా మండలంలో ప్రస్తుతం పని చేసిన ఏవో అత్తే సుధాకర్ మంచిర్యాల జిల్లా భీమారం డిప్యూటేషన్ పై వెళ్లగా ఆయనకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఏవో శ్రీజ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ శాఖ పరంగా అందవలసిన అన్ని సేవలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల డీలర్స్ బుర్ర సుధాకర్, తాళ్ల రాజేందర్, అల్లాడు సురేష్ , బొమ్మ రమేష్ రెడ్డి , మల్క రాజేశ్వరరావు , అవిరినేని రఘుపతిరావు ,దర్ని రాజేందర్ , దుదిల్ల సత్యం , నల్లాల శ్రీనివాస్, బత్తుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆటల పోటీలు

*వైరా, నవంబర్13,ప్రభాతవార్త:*

వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో గత మూడు రోజులుగా పదో జోనల్‌స్థాయి స్పోర్ట్స్ బుధవారంతో ముగిశాయి. గత మూడు రోజులుగా ఆటల పోటీలు విద్యార్థినిలు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆటలాడారు. నిర్విఘ్నంగా కొనసాగుతున్న సంక్షేమ గురుకుల జోనల్ స్పోర్ట్స్ మూడో రోజు పోటాపోటీగా జరిగాయి. పలు గేమ్స్, స్పోర్ట్స్ ఈవెంట్స్‌లో పలువురు విద్యార్థులు గెలుపును అందుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సమత తెలిపారు. లాంగ్‌జంప్, హైజంప్, 400 రిలే క్యారమ్స్ చదరంగం తదితర క్రీడాంశాల్లో విద్యార్థులు నువ్వానేనా అన్నట్లు తలపడి ఫైనల్స్ చేరుకున్నట్లు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఓవరాల్ ఇంచార్జి కె.శ్రీదేవి వెల్లడించారు. సాయంత్రం జరిగిన ప్రత్యేక సమావేశంలో వైరా తహశీలానదర్ కెవి.శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా వైరా కళాశాల విద్యార్థిని నృత్యం అలరించింది. ఈ సందర్భంగా తహశీల్దార్ చిన్నారి నాగసుష్మ, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపిసికి నగదు బహుమతిని అందజేశారు.



## చదివిన పాఠశాలపై మమకారం చాటిన పూర్వ విద్యార్థులు

**టీవీ మరియు ఫర్నిచర్ బహూకరణ**

*మల్హర్ రావు, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల లో బుధవారంప్రధానోపాధ్యాయులు బి సదానందం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన బాలసంకుల ఉదయ భాస్కర్ ,సార్ల రాజయ్య ,మల్క జగన్మోహన్ రావు ,మల్క రవీంద్ర మోహన్ రావు ,పల్లెర్ల లక్ష్మీనారాయణ టెలివిజన్ ను (టీ వి) బహుకరించారు . అదేవిధంగా పూర్వ విద్యార్థులైన రవీందర్ మరియు సమ్మయ్య పాఠశాల అవసరం నిమిత్తం 8 కుర్చీలను బహుకరించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి జి.లక్ష్మణ్ బాబు , తాడిచర్ల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సిహెచ్ తిరుపతి, రామారావు పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి బి పద్మ, ఉపాధ్యాయురాలు బి కవిత ఉపాధ్యాయులు జి . మహేష్ ,అరుణ్ కుమార్ మరియు ఐ.సురేష్ మరియు గ్రామ పెద్దలు చంద్రయ్య విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



## రేలకాయలపల్లిలో ఘనంగా కాళోజి వర్థంతి

*కారేపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త*

సింగరేణి మండలం రేలకాయలపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నంత పాఠశాలలో బుధవారం నాడు కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పీఎంఆర్సి ఏసీఎంఒ ఎల్ రాములు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎల్ రాములు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు నిజం దామన నీటికి అరాచక పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని ఎక్కుపెట్టారని పుట్టుక నీది చావు నీది బతుకంతా సమాజానిదేనని అంటూ ఒక సీరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక అన్న కాళోజి మాటలని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాసరావు డిప్యూటీ వార్డెన్ బి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు డి బిక్ష బి రమేష్ జీ సక్రాం డి వీరన్న ఎం రాంబాబు జి వీరన్న సిహెచ్ వెంకటేశ్వర్లు ఎం శివ ది తార విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ వరంగల్ 2 డిపో ఉద్యోగుల జీవిత భాగస్వాములకు ఆరోగ్య పరీక్షలు

## ప్రారంభించిన డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్

నవంబర్ 13, ప్రభాతవార్త

బాలసముద్రం :ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్యాలు వారి జీవిత భాగస్వాముల చేతుల్లోనే ఎక్కువగా ఉందని డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్ అన్నారు. మంగళవారం ఉదయం వరంగల్ 2 డిపో ఉద్యోగుల భాగస్వాములకు గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ప్రోగ్రాం ద్వారా వారికి పరీక్షలు చేయించేందుకు హనుమకొండ ఆర్టిసి డిస్పెన్సరీ లో ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఆరోగ్యమే మహాభాగ్యమని జీవిత భాగస్వామి కూడా ఆరోగ్యంగా ఉంటే ఉద్యోగి కూడా ఆరోగ్యంగా ఉంటూ తన వృత్తిని నిర్వహిస్తాడని అన్నారు. కాబట్టి ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య రక్షణ బాధ్యతతో పాటు వారు సరైన ఆహార నియమాలు పాటిస్తూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యంగా ఉండే విధంగా జీవిత భాగస్వాములు కృషి చేయాలని అన్నారు. ఈ గ్రాండ్ ఛాలెంజ్ హెల్త్ మేళా క్యాంపును డిప్యూటీ రీజినల్ మేనేజర్ భాను కిరణ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ 2 డిపో మేనేజర్ జ్యోత్స్న , డాక్టర్లు వి. మన్మోహన్, యస్. కీర్తి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



## వేరుశెనగ పంట సాగుపై అవగాహన సదస్సు

వేలేరు, నవంబర్ 13, ప్రభాతవార్త.

పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మమునూర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కృష్ణోన్నతి యోజన పథకం క్రింద నూనె గింజల పంటల నమూనా గ్రామాలుగా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామం ఎంపిక చేసుకొని వేరుశెనగ పంట సాగు పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు ప్రధాన శాస్త్రవేత్త డా. రాజన్న ముఖ్య అతిథిగా హాజరై కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న కృష్ణోన్నతి యోజన పథకం భాగంగా వేరుశెనగ మరియు ప్రొద్దు తిరుగుడు పంటలను సాగు చేసి సుస్థిరత సాధించాలని కోరారు. ప్రస్తుతం భారత దేశం ఇతర దేశాల నుండి 57 శాతం వంట నూనెలను దిగుబడి చేసుకుంటుంది, కాబట్టి వేరు శెనగ మరియు ప్రొద్దు తిరుగుడు పంటలలో సుస్థిరత సాధించి దిగుబడి పెంచాలని కోరారు. ఆ తర్వాత వివరగా శాస్త్రవేత్త రైతులు అడిగిన సమస్యలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుమారుగా వంద మంది వేరు శెనగ రైతులు మరియు యంగ్ ప్రొఫెషనల్ సాయి చంద్ పాల్గొన్నారు.



## బాసర ట్రిపుల్ ఐటి లో తీతీజుశి నాయకులపై దాడిని ఖండిస్తున్నాం

ఎడ్యుకేషన్ కేయు ప్రభాతవార్త 13



ఈ రోజు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (తీతీజుశి) కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తీతీజుశి జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచెర్ల. రాంబాబు మాట్లాడుతూ " ఇటీవల బాసరలోని ట్రిపుల్ ఐటి క్యాంపస్ లో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకొని తీతీజుశి విద్యార్థి నాయకులు నిజనిర్ధారణ కోసం అని క్యాంపస్ కి వెళ్తే అక్కడున్న సెక్యూరిటీ సిబ్బందితో తీతీజుశి నాయకులను విచక్షణ రహితంగా రక్తం వచ్చేలా కొట్టించి గాయపరచడం జరిగిందని అసలు బాసర ట్రిపుల్ ఐటి లో ఏం జరుగుతుందో సమాజానికి అర్థం కావట్లేదని, ఎందుకు విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పాడుతున్నారో అర్థంకాక సమాజం నివ్వెరపోతుందన్నారు. ఎందుకు బాసర ట్రిపుల్ ఐటి కి బాహ్య సమాజంతో సంబంధం లేకుండా యూనివర్సిటీ యాజమాన్యం ప్రవర్తిస్తుందో సమాజానికి సమాధానం చెప్పాలని అన్నారు..వెంటనే విద్యార్థిని మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని,అదేవిధంగా విద్యార్థి నాయకులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, గట్టు.ప్రశాంత్,సాయి,మణికంఠ, అఖిల్,దినేష్, విష్ణువర్ధన్, సాగర్,చందు,లోకేష్,ఆకాష్, లక్ష్మణ్,

# అరుణాచలం కు హనుమకొండ నుండి ఆర్టీసీ ప్రత్యేక బస్సు

## జెండా ఊపి ప్రారంభించిన డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవరావు (మెకానికల్) ,

నవంబర్ 13, ప్రభాతవార్త బాలసముద్రం :

కార్తీకమాసంలో భక్తులు ముఖ్యంగా సోమవారాలు మరియు పౌర్ణమి రోజుల్లో శైవ క్షేత్రాలను దర్శించుకోవడానికి ప్రాధాన్యం ఇస్తారు. దీనికి అనుగుణంగా వరంగల్ రీజియన్ లో భక్తుల సౌకర్యార్థం అరుణాచలం ప్రత్యేక బస్సు సర్వీసును 92222 అందుబాటులో ఉంచడం జరిగింది. వరంగల్ 2 డిపో మేనేజర్ శ్రీమతి జోత్స్న గారి ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ శ్రీ శ్రీనివాసులు, మరియు వరంగల్ 1 డిపో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ డిపో చిమ్మని సంతోష్ కుమార్, సిబ్బంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులందరూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆదరించాలని , టిక్కెట్లు ఆన్లైన్ లేదా సమీప బస్టాండ్ కౌంటర్ల వద్ద బుక్ చేసుకోవాలని అన్నారు. బస్సును ఆదరించి టికెట్లు బుక్ చేసుకున్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు



## హోరాహోరీగా పదవ జోనల్‌స్థాయి క్రీడా పోటీలు

రాయపర్తి, నవంబరు 13 ప్రభాతవార్త :



రాయపర్తి మండలకేంద్రంలో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలోజరుగుతున్న పదవ జోనల్‌స్థాయి క్రీడా పోటీలలో విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ క్రీడా పోటీల్లో భాగంగా అండర్ 14, 17, 19విభాగాలలో పలు క్రీడలలో నిర్వహించిన పోటీలలో భాగంగా షాట్‌పుట్ అండర్ 17విభాగంలో మొదటి ప్లేస్‌లో రాయపర్తి గురుకుల పాఠశాలకు చెందిన కె.స్పందన నిలిచింది. అండర్ 14విభాగంలో జి.అంజలి, నరసింహుల పేట మొదటి ప్లేస్‌లో నిలిచారు. అండర్ 14 క్యారమ్స్‌లో విజేతలుగా హసన్‌పర్తి పాఠశాలకు చెందిన విద్యార్థులు గెలుపొందారు. చెస్ ఆటలో అండర్ 17విభాగంలో మడికొండ పాఠశాల అండర్ 19విభాగంలో మహబూబాబాద్ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. వీటితోపాటు అండర్ 14 ఖో ఖో విభాగంలో రాయపర్తి, మడికొండ పాఠశాలలు ఫైనల్‌కు చేరుకున్నట్లు రాయపర్తి సాంఘీక సంక్షేమ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సరిత బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులు క్రీడా స్పూర్తితో క్రీడల్లో పాల్గొంటున్నారని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, విద్యార్థులు క్రీడా స్పూర్తితో ముందుకు సాగాలని వరంగల్ డీసీవో అపర్ణ సూచించారు.

## బీసీల ప్రయోజనాలు కాపాడాలి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 13 ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఉన్న సాధ్య సాధ్యాలను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావుకు 42శాతం రిజర్వేషన్లకు సంబంధించి ఒక సమగ్రమైన నివేదికను అందచేశామని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డా.తిరునహరి శేషు తెలిపారు. హైదరాబాద్‌లో చైర్మన్ చాంబర్‌లో కలిసి నివేదిక అందచేసిన సందర్భంగా శేషు మాట్లాడుతూ కులగణన లో భాగంగా బీసీల రాజకీయ వెనుకబాటు తనాన్ని గుర్తించడంతోపాటు డెడికేటెడ్ బీసీ కమిషన్ రిపోర్టు ఆధారంగా స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించడానికి ఉన్న అన్ని అవకాశాలను ప్రభుత్వం పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. 42శాతం రిజర్వేషన్ల కల్పనలో న్యాయ ప్రక్రియ రాజ్యాంగ సవరణ కీలకమైన అంశాలు కాబట్టిప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా 42శాతం రిజర్వేషన్లు సాధించవచ్చునని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బీసీ నాయకులు దారబోయిన సతీష్ బుట్టి శ్యామ్ యాదవ్ పాల్గొన్నారు.






## కేయు మెడికల్ ఆఫీసర్ కు దరఖాస్తు ఆహ్వానం

ఎడ్యుకేషన్ కేయు, ప్రభాతవార్త 13:

కాకతీయ విశ్వవిద్యాలయ ఆరోగ్య కేంద్రం లో ఒప్పంద ప్రాతిపదికన పూర్తి స్థాయి మెడికల్ ఆఫీసర్ గా (ఒక పురుష, 1 మహిళా) పని చేయటానికి ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి నవంబర్ 20 వ తేది లోపు దరఖాస్తు కోరుతూ నోటిఫికేషన్ ను రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి విడుదల చేసారు. అభ్యర్థులు విద్యార్హత కనీసం ఎం.బి.బి.ఎస్. పూర్తి చేసి ఉండాలి, నియామకం పూర్తిగా ఒప్పంద ప్రాతిపదికన ఉంటుంది, ఎంపిక అయిన వారికి వేతనం రూపాయలు 60,000/ (రూపాయలు అరవై వేలు మాత్రమే), పూర్తి చేసిన దరఖాస్తులు నవంబర్ 20 వ తేది సాయంత్రం 4.00 గంటల లోపు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కార్యాలయం లో సమర్పించాలని ఆ నోటిఫికేషన్ లో పేర్కొన్నారు

## తెలంగాణ వైతాళికుడు కాళోజి నారాయణరావు

హసన్ పర్తి, నవంబర్ 13, ప్రభాత వార్త.

వి6 తీన్మార్ గ్రేటర్ వరంగల్ 1 వ డివిజన్ లోని ఎరగట్టు గుట్ట జంక్షన్ వద్ద ప్రజా కవి గొప్ప సాహితి వేత్త తెలంగాణ ఉద్యమ కారుడు పద్మ విభూషన్ కాళోజి నారాయణ రావు గారి 22 వ వర్ధంతి సందర్భంగా కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన రజిని పాడి మల్లా రెడ్డి, నాగరాజు, దేవేందర్, అనిల్ కుమార్ పాల్గొన్నారు

## బంధన్ హాస్పిటల్ పై ఐఎంఏకు ఫిర్యాదు

నవంబర్ 13, ప్రభాతవార్త బాలసముద్రం :

హనుమకొండ బంధన్ హాస్పిటల్ లో తనకు జరిగిన అన్యా యంపై బుధవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాళిప్రసాద్ కు బాధితుడు జర్నలిస్టు కృష్ణ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంతో జత చేసిన రిపోర్ట్స్ చూసి సానుకూ లంగా స్పందించిన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కాళిప్రసాద్ మాట్లాడుతూ బాధితుడు ఇచ్చిన బంధన్ హాస్పిటల్ ఫిర్యాదుపై ఐఎంఏ ఈసీలో వర్చించి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ వినతి పత్రం ఇచ్చే సమయంలో వరంగల్ తూర్పు జర్నలిస్టులు పాల్గొన్నారు

## రాజనీతిశాస్త్ర సెమినార్ గోడపత్రిక ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 13ప్రభాతవార్త :

కేయూ పొలిటికల్ సైన్స్ విభాగ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన ఒకరోజు జాతీయ సింపోజియం అస్పిరేషన్ ప్రామిసెస్ అండ్ పొలిటికల్ పర్ఫార్మెన్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై నిర్వహిస్తున్న విభాగ అధిపతి డా.సంకేనేని వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన గోడపత్రికను వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, దూరవిద్య సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం, విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షులు డా.కృష్ణయ్య, ఫ్యాకల్టీ మెంబర్స్ డా.లక్ష్మీనారాయణ, డా.సత్యనారాయణ, డా.నాగరాజు, డా.సంజీవ్, డా.విజయ్‌కుమార్, డా.సోమలింగం, స్కాలర్స్ నరేష్, సురేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## 26నుంచి కేయూ డిగ్రీ పరీక్షలు ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 13ప్రభాతవార్త :

కేయూ డిగ్రీ పరీక్షలు ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డా.ఎం.తిరుమలదేవి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షా టైం టేబుల్‌ను విడుదల చేయడం జరిగిందని, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని వారు పేర్కొన్నారు.

## ఇంటర్ యూనివర్శిటీ తైక్వాండో జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 13ప్రభాతవార్త :

సోమవారం నుంచి 15వ తేదీ వరకు అమృతసర్‌లోని గురునానక్ దేవ్ యూనివర్శిటీలో జరుగు తైక్వాండో (మహిళ) ఆల్ ఇండియా జోన్ ఇంటర్ యూనివర్శిటీ పోటీల టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్యవెంకయ్య ఒకప్రకటనలో తెలిపారు. వీరిలో హన్మకొండ కేయూ డిగ్రీ కాలేజీ నుంచి జి.శిరీష, ఎన్.తేజశ్విని, వరంగల్ వాగ్దేవి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్స్ నుంచి కె.శ్రావణి, జనగామ ఏకశిల డిగ్రీకాలేజీ నుంచి బి.రుద్ర, చెన్నూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి పి.నాగలక్ష్మీ, మహబూబాబాద్ నలంద డిగ్రీ కాలేజీ నుంచి సిహెచ్.తులసి ఉన్నట్లు, వీరికి మహబూబాబాద్ కె.రమేష్ ఉన్నట్లు ఆయన తెలిపారు. వీరిని వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి అభినందించారు.

# ములుగు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేయండి

*ములుగు, నవంబర్ 13, ప్రభాతవార్త ,*

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ మరియు ఎస్పీ శబరీష్ గారిని కలిసి బి. ఆర్.ఎస్ పార్టీ ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్ మాజీ ఎంపీటీసీలు గొర్రె సమ్మయ్య, ఆరెందుల కుమారస్వామి బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర మరియు ఎస్పీ శబరీష్ లకు ములుగు జిల్లా టిఆర్ఎస్ నాయకులు కోగిల మహేష్ మరియు మాజీ ఎంపీటీసీలు గొర్రె సమ్మయ్య యాదవ్ ఆరెందుల కుమారస్వామి క్యాంపు కార్యాలయంలో కలిసి ములుగు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించే విధంగా చొరవ చూపాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మితిమీరిన వేగంతో ఇసుక లారీలు మరియు ఇతర వాహనాలు రావడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, తరచు రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని తక్షణమే వాటిని నివారించే విధంగా ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు బస్టాండ్ దగ్గర



మరియు గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, అలాగే ఇసుక లారీలను నియంత్రించే విధంగా సమయపాలనను పాటించే విధంగా చొరవ చూపాలని ఎస్పీ గారిని కోరారు. సానుకూలంగా స్పందించి ములుగు జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ కచ్చితంగా అధికారులతో చర్చించి త్వరలోనే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# ములుగు వార్త

## సామాజిక ఆర్థిక రాజకీయ కులగణన సర్వేలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలి

*ములుగు, నవంబర్ 23, ప్రభాతవార్త :*

జెగ్గన్నగూడెం పరిధిలోని గొత్తి కోయ గూడెం లో సామజిక, ఆర్థిక, రాజకీయ మరియు కుల గణన సర్వే పంచాయతీ కార్యదర్శి అజ్మాత్ నిర్వ హించారు. జెగ్గన్న గూడెం పక్కన ఉన్న 20 గొత్తి కోయా కుటుంబా లను సర్వాపూర్ జీపీ కార్యదర్శి అజ్మాత్ గారు బుధవారం నాడు ఇంటింటి సర్వే చేయడం జరిగింది.. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అజ్మిత్ మాట్లాడుతు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టమ్మకంగా నిర్వహిస్తున్నా సామాజిక ఆర్థిక రాజకీయ కులగణనసర్వే ను ప్రతి కుటుంబం విధిగా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సామజిక ఆర్థిక రాజకీయ మరియు కుల గణన సర్వే వల్ల ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతాయానీ అజ్మాత్ అన్నారు. ఈకార్యక్రమంలో జీపీ పంచాయతీ కారోబార్ మంకిడి వినోద్ గొత్తికొయా గూడెం పెద్దలు లింగమూర్తి. బీమా సాంబ లక్ష్మన్ పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

*గోవిందరావుపేట ప్రభాతవార్త*



గోవిందరావుపేట మండల కేంద్రంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహా నాయక్ ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాని అధ్యక్షతన ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ గోవింద నాయక్ లువిచ్చేసి, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి గోవిందరావుపేట మండలంలో బిఆర్ఎస్ కార్యకర్తలు చాలా ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, మా మండలంలో పార్టీ క్యాడర్ మాత్రము బలంగా ఉందిని, ఇప్పటికిప్పుడు ఎలక్షన్ వచ్చిన ములుగు గడ్డ పైన తెలంగాణ బిఆర్ఎస్ జండా ఎగురవేస్తామనిఅన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కరోనా కష్టకాలంలో మంత్రుల జీతాలు గాని ఎమ్మెల్యేల జీతాలు గాని ఆఫ్ చేసి రైతులకు రైతుబంధువేశారని, కానీ కాంగ్రెస్ గవర్నమెంట్ వానకాలం రైతుబంధు ఇలాగే ఆరు గ్యారెంటీలు ఇచ్చిన ఒక బస్సు తప్ప ఏది సరిగా అమలు కావడం లేదు అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సన్న రకం ధాన్యానికి బోనస్ గాని ఇప్పటివరకు వేయలేదుఅన్నారు. కాలయాపన పేరు మీద సర్వేలు చేస్తున్నారు. పాలన గాలికి వదిలేసినారు అని, కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఎంపీపీవిమర్శించారు. పసర గ్రామానికి చెందిన కోమటిరెడ్డి సమ్మిరెడ్డి 39000, బి ప్రశాంత్ రామ్ నగర్ తండా 27,000, జి పద్మ పసర 60000,. శ్రీనివాస్ 17,500, గోవిందరావుపేట్ బి విజయ, 22,500 మాన్య తండా నందిని, గోవిందరావుపేట 13,500. శ్రీనివాస్, జె గోవిందరావుపేట 12000 నివాస్, ఎస్ 19500 గోవిందరావుపేట్, శాంతమ్మ రాఘవపట్నం 23 500,చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి రమేష్ నా పూర్ణచందర్,బూరెటి మధు మండల్ అధికార ప్రతినిధి, పిన్నింటి మధుసూదన్ రెడ్డి,ఎం సాంబయ్య కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్,వెలిశాల స్వరూప,అల్లూరి శ్రీనివాసరావు,అజ్మీర్ సురేష్ చందులాల్, బొల్లం ప్రసాద్, టి హరి సింగ్,కులసాని శ్రీనివాసరావు,మోహన్ రాథోడ్, కొండి రమేష్, డి సంజీవ,ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు హరిబాబు, గోదా కనకయ్య, బైకాను ఓదేలు కృష్ణారెడ్డి,కే కృష్ణ,జాలిపర్తి రామారావు మతదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు క్రీడల దుస్తుల పంపిణీ

**199798 పూర్వ విద్యార్థులు**



**గోవిందరావుపేట ప్రభాతవార్త ,నవంబర్** 13బాల లదినోత్స వాన్ని పురస్కరించుకొని పసర జెడ్పిఎస్ఎస్ 1997 98 బ్యాచ్కి చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం పసర హైస్కూల్లోఆరవ, ఏడవ తరగతి విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు, విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులకు పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు,

## ఇసుక లారీలను అడ్డు కున్న రైతులు

**దుమ్ము దూళి తో పంటలు పాడవుతున్నాయని ఆవేదన**

**ప్రభాత వార్త, వాజేడు.:** మండలం లోని రాంపురం, అయ్యావారి పేట ఇసుక ర్యాంపుల వలన పంటలు నష్టపోతున్నామని ధర్మవరం గ్రామ రైతులు బుధవారం ఇసుక లారీలను అడ్డు కున్నారు. మిర్చి తోట ల మధ్య నుండి ఇసుక లారీలు వెళ్తుండటం తో వాటి నుండి వచ్చే దుమ్ము దూళి కి పంటలు నష్టపోతున్నామని వందలాది ఎకరాల మిర్చి సాగు దెబ్బ తింటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు మద్దతుగా బి ఆర్ యస్ మండల అధ్యక్షులు పెనుమల్లు రామ కృష్ణారెడ్డి ధర్నా లో పాల్గొని మాట్లాడుతూ గిరిజన సొసైటీ పేరుతొ ఉన్న ఇసుక క్వారీ ని నడుపుతున్న రైజింగ్ కాంట్రాక్టర్ ఇస్తానుసారం గా నిబంధనలకు విరుద్ధంగా రాత్రి పూట లోడింగ్ చేసుకొని పంట పొలాల మధ్యలోంచి లారీలను పంపడం వలన మిర్చి కి దుమ్ము దూళి చేరి పంటకు కొత్త కొత్త వైరస్ లు వస్తున్నాయని టీజీ ఎమ్ డి సి వాళ్ళు పట్టించుకోకపోవడం తో అదనపు బక్కెట్లు విచ్చల విడిగా వేస్తున్నారని అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతులు మాట్లాడుతూ రోడ్డు క్యూరింగ్ చెయ్యకుండా అర్ధ రాత్రి లోడింగ్ చేసి



లారీలను పంపుతున్నారని వాటి వలన చేతికొచ్చే పంట నాశనం అవుతుందని అన్నారు. రాంపురం క్వారీ ని ఏప్రిల్ నెల వరకు బంద్ చెయ్యాలని డిమాండ్ చేశారు.లేకపోతే రైతులందరం ధర్నా చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎమ్ పి పి అల్లి సూరిబాబు, బొల్లె బాబు తదితరులు పాల్గొన్నారు

## సీపీఎస్ అభ్యర్థిని గెలిపించండి

**ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి.**



**మంగపేట నవంబర్13, ప్రభాత వార్త,** ఖమ్మంనల్గొండవరంగల్ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ప్రచారం లో భాగంగా బుధవారం ములుగు జిల్లా లోని మంగపేట మండలం జడ్ పీ హెహెచ్ ఎస్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, హై స్కూల్స్ మరియు ఇతర పాఠశాలల్లో సీపీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి సందర్శించి మాట్లాడారు. మంగపేట మండలంతో తనకు విడదీయరాని సంబంధం ఉందని ఇక్కడే చదివి వైద్యుడుగాపని చేస్తున్నానని ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో ఈ ఎన్నికల్లో పోటీచేయడం జరుగుతుందని వేంకట స్వామి అన్నారు. ఫిబ్రవరి లో జరగబోయే శాసన మండలి ఎన్నికలకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు, అధ్యాపకుడు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. టీచర్ లీలిది ఓటు నమోదు కొరకు మరియు సందేహాల నివృత్తికై 8341341108 నంబరును సంప్రదించగలరు అని తెలియచేశారు. తను మాట్లాడుతూ సీపీఎస్ ఉపాధ్యాయుల సహకారం తో ,ఓపిఎస్ ఉపాధ్యాయుల ఆశీర్వాదంతో పాత పెన్షన్ సాధన ధ్యేయంగా ఉపాధ్యాయ అధ్యాపక, ఆచార్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, యూనియన్లకు అతీతంగా పనిచేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సిద్దంశెట్టి రామగోవిందం ఏ.లక్ష్మి నర్సయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం జడ్పీఎస్ఎస్ పాఠశాలను సందర్శించిన... మండల కాంగ్రెస్ నాయకులు.

ఏటూరునాగారం రూరల్, నవంబర్ 13( ప్రభాత వార్త ).మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం రామన్నగూడెంలో జెడ్పీఎస్ఎస్ స్కూల్, మరియు ప్రాదమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులను ఉపాధ్యాయులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. జడ్పీఎస్ఎస్, మరియు ప్రాథమిక పాఠశాలలో 250 మంది విద్యార్థులు ఉన్నారని బాత్ రూమ్ లు, వాష్ రూమ్ లు, వంట రూమ్ ల బిల్లులు రాక సదరు కాంట్రాక్టర్ పనిని సగం లో వదిలేసి పోవడం వల్ల ఇబ్బంది గా ఉందని, తెలుసు కొని సదరు కాంట్రాక్టర్ తో ఫోన్ లో మాట్లాడి అధికారులతో మంత్రి సీతక్క తో ఫోన్ లో మాట్లాడించి విద్యార్థులకు వాష్రూమ్, లేట్ రూమ్ పోవడానికి ఇబ్బందిగా ఉందని తొందరగా సదరు పనులను పూర్తి చేయాలని కోరినారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులను పిలిపించి విద్యార్థులకు ఏమి అవసరం ఉన్నాయో వాటిని త్వరగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్, మండల సహాయ కార్యదర్శి ముమ్మానేని రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు గార మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మినీ జాతరకు ఐటిడిఏ సన్నద్ధం

జాతర నిర్వహణకు మిగిలింది రెండు నెలలే
గిరిజన సంఘాలలో జాతరపై సమాలోచన చేసిన పీవో
అందరం కలిసి కట్టుగా విజయవంతం చేయాలి
నెల ముందుగానే అధికారులతో మరోసారి సమీక్ష
ఐటిడిఏ ఆధ్వర్యంలో పనుల పర్యవేక్షణ ఉంటుంది
మినీ జాతరలో కీలకం కానున్న గిరిజన సంఘాల పాత్ర



*తాడ్వాయి,నవంబర్ 13, ప్రభాతవార్త:*

లక్షలాది మంది భక్తులు హాజరయ్యే మినీ మేడారానికి ఐటిడిఏ ద్వారా గిరిజన సంఘాల పాత్ర కీలకంగా ఉంటుంది. ఇందుకు గాను అన్ని విధాల సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ప్రాజెక్టు అధికారి సమాలోచనతో ప్రణాళికలు రూపొందించి సంఘాలతో సమావేశం నిర్వహించారు. కీలక అంశాలను ఈ సమస్యలో చర్చించారు. గిరిజన సంఘాలకు ఎంతో అనుభవం ఉన్నందున వారి సలహాలు, సూచనలు పరిగణలోకి తీసు కుంటున్నారు. చేపట్టే పనులు ఏ విధంగా నిర్వహించాలి ఈనే అంశాలను ఈ సమీక్షలోనే కాకుండా మరొక దఫాలో నిర్వహించే సమీక్షలో కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. గిరిజన సంఘాల నాయకులు సూచించిన వాటిని పరిగణలోకి తీసుకుంటారు. మినీ జాతర నిర్వహణకు కావాల్సిన ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. గతంలో కంటే ఈ సారి ముందంలో ఉండేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. గంతంలో చోటు చేసుకున్న లోటు పాట్లను అధిగమించి కావాల్సిన ఏర్పాట్లను గిరిజన సంఘాలు చూసుకునే విధంగా ప్రభుత్వానికి నివేధికలు పంపనున్నారు. మినీ జాతరలో ఎన్ని శాఖల అధికారులకు బాధత్యలు అప్పగించాలనేది కీలకం చేయనున్నారు. భక్తులు, పూజారులకు కావాల్సిన అవసరాలను గతంలో నుండి ఐటిడిఏ చూస్తుంది. గిరిజన సంఘాల నాయకులు ససమ్యలను వినతిపత్రాల ద్వారా తెలిపారు. తుడుం దెబ్బ ఉద్యోగుల సంఘం, విద్యార్థి సంఘం, ఉద్యోగుల సంక్షేమ పరిషత్ తుడుం దెబ్బ యువ సేన, ఐటిడిఏలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన కాటాపురం విద్యార్థి

వాలీబాల్ క్రీడలో రాణిస్తున్న వినయ్‌కు ప్రసంశలు
ఉపాధ్యాయులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజల హర్షం
వినయ్ క్రీడల్లో రాణించాలని ఆకాంక్షిస్తున్న జిల్లా అధికారులు

**తాడ్వాయి,నవంబర్ 13, ప్రభాతవార్త:** విద్యా కుసుమంగా రాణిస్తున్న వినయ్ వాలీబాల్ క్రీడలో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఎంతో గర్వించదగ్గ విషయంగా ఉంది. మండలంలోని కాటాపూర్ హైస్కూల్‌లో చదువుతున్న జి. వినయ్ కుమార్ ఇటీవల జరిగిన వాల్ బాల్ క్రీడల్లో ఎం పికైనాడు. గత నెలలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల్లో విజయం సాధించాడు. ఈ క్రమంలో విద్యార్థి వినయ్ ప్రతిభను, తెలివితేటలను మెచ్చుకొని రాష్ట్ర స్థాయి క్రీడా విభాగం అధికారులు నవంబర్ మొదటి వారంలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు హాజరు కావాలని సూచించారు. ఈ క్రమంలో ఈ విద్యార్థి రాష్ట్ర స్థాయి క్రీడలకు వెళ్లి ఎంపకైయ్యాడు. అండర్ -14 విభాగంలో



వినయ్ తన ప్రతిభను చాటాడు. ఈ నెల చివరి వారంలో ఫైనల్ పోటీలుంటాయి. చిన్న వయస్సులో చదువుతో పాటు క్రీడల్లో రాణించడం పట్ల అధికారులు ప్రసంశిస్తున్నారు. అంతే కాకుండా మారూ మూల ప్రాతంలో కొనసాగుతున్న కాటాపురం హైస్కూల్ నుండి ఎంపిక కావడం ఎంతో గర్వించదగిన విషయ మంటున్నారు. పాఠశాల ఉపాధ్యా యులు వినయ్‌ను ఈ సందర్భంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు వినయన్‌ను ప్రోత్సహిస్తూ దైర్యంగా ఉండి గెలుపొందాలని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అధికారులు కూడా వినయ్ ప్రతిభ పట్ల ప్రసంశించారు. మిగతా విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, మిగతా పాఠశాలల ఉపాధ్యాయులు వినయ్‌కు అభినందనలు తెలియజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారులు

వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ గోపాలరావు, డాక్టర్ రణధీర్..

**గోవిందరావుపేట ప్రభాతవా ర్త** మండలంలోని బుధవారం ములుగు జిల్లా స్పెషల్ ఆఫీసర్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, వ్యాధి నిరోధిక టీకాల జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ లు,పసర, గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆస్పత్రి రికార్డ్స్ మందుల స్టాక్ పొజిషన్ పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. గోవిందరావుపేట, పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి వారికి అందుతున్న ఆరోగ్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాలని, ఆప్యాయతతో రోగులను పలకరించి వైద్య సేవలు చేయాలని, ప్రసవాల సంఖ్యను పెంచాలని తెలిపారు. కేంద్రాలలోని ల్యాబ్ టెక్నీషియన్ రూమ్, మందుల స్టోరేజ్ రూములను ఇన్ పేషెంట్ వార్డులను సందర్శించి, అత్యవసర మందుల వివరాలు చికిత్సకు వచ్చే రోగుల పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రాలలో కేడర్ స్ట్రెంత్ మరియు మోలిక సదుపాయాల స్థితిగతులను పరిశీలించారు.



జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశించిన కాలంలో 100 పూర్తి చేయాలని సిబ్బందికి తెలిపారు. లేనియెడల వారిపై శాఖపరమైన చర్యలు ఉంటాయని కావున అనుగుణంగా, మెదులుకొని నిరంతర వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ సూపరిండెంట్ జితేందర్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు.చంద్రకాంత్, డాక్టర్. మధు, డెమో సంపత్ ఫార్మసిస్టులు స్టాఫ్ నర్సు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి అపార్ ఐడి జనరేట్ చేయాలి

...సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు..



**ఏటూరునాగారం రూరల్, నవంబర్ 13(ప్రభాతవార్త).**స్థానిక విద్య వనరుల కేంద్రం ఏటూరునాగారంలో మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్లయ్య అద్యక్షతన ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించు కోవటం జరిగింది. అపార్ ఐడి, మరియు యూడైస్, ఆధార్ లేని వివరాలు సేకరించి అప్డేట్ చేయటం నాస్ సంబందించిన విషయాలను ఎంఈఒ ప్రధానో పాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ కార్యాలయం సమగ్ర ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు హాజరై మాట్లాడుతూ.. యూడైస్ లో నమోదైన ప్రతి విద్యార్థికి కేంద్ర (ప్రభుత్వం జారీ చేస్తున్నా అపార్ ఐడి తప్పని సరిగా జారీ చేయించాలి. దీని కొరకు విద్యార్థి వివరాలు చెక్ చేసుకోని అన్ని వివరాలు సరిగ్గా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అనుమతి పత్రం తీసుకొని అట్టి పిల్లలలకు అపార్ ఐడి జనరేట్ చేయాలన్నారు. ఎఫ్ఆర్ఎస్ లో ప్రతిరోజు విద్యార్థుల హాజర్ అప్డేట్ చేయలన్నారు. డిశంబర్ 4 న జరగ బోయే నాస్ సర్వే పరీక్ష ములుగు జిల్లా ముందంజలో ఉండాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పిహెచ్ఎస్ ఏటూరు నాగారం హెచ్ఎం వి సాంబశివరావు, ఆశ్రమ పాఠశాల (బాలికల) హెచ్ఎం సతీష్ కుమార్, మిస్ కో ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్ఎఎస్ పరీక్షలో ములుగు జిల్లా ముందంజలో ఉండాలి

సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్ అర్షం రాజు



**ఏటూర్‌నాగారం, నవంబర్ 13, ప్రభాతవార్త:** డిసెంబర్ 4న జరగబోయే ఎన్ఏఎస్ (నేషనర్ అచ్యువ్‌మెంట్స్ సర్వే ) పరీక్షలో ములుగు జిల్లా పాఠశాలల విద్యార్థులు ముందంజలో ఉండాలని జిల్లా సమగ్ర శిక్షా ప్లానింగ్ కో ఆర్డినేటర్ అర్షం రాజు అన్నారు. ఏటూర్‌నాగరంలోని విద్యా వనరుల కేంద్రంలో బుధవారం మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అర్షం రాజు మాట్లాడుతూ యుడైస్‌లో నమోదైన ప్రతి విద్యార్థికి కేంద్ర ప్రభుత్వం జారీ చేస్తున్న " అపార్ ఐడి " తప్పని సరిగా జారి చేయాలని దీని కోసం విద్యార్థి వివరాలు చెక్ చేసుకొని నిర్ధారించుకున్న తరువాత విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అనుమతి పత్రం తీసుకొని అట్టి విద్యార్థులకు అపార్ ఐడి జ నరేట్ చేయాలని సూచించారు. ఎఫ్ఆర్ఎస్‌లో ప్రతి రోజు విద్యార్థుల హాజరును అప్‌డేట్ చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో జెడ్పిహెచ్ఎస్ ఏటూర్‌నాగారం ప్రధానోపాధ్యాయులు సాంబ శివరావు, ఆశ్రమ పాఠశాల (గర్ల్స్) ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ మరియు సిఆర్‌పిలు, మిస్ కో ఆర్డినేటర్లు సీవో, ఐఈఆర్‌పిలు పాల్గొన్నారు.

## వైభవంగా తులసీ కళ్యాణం

*ఏటూర్‌నాగారం, నవంబర్ 13, ప్రభాతవార్త:*



స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో బుధవారం సాయంత్రం వైభవంగా తులసీ కళ్యాణం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయ అర్చకులు యల్లా ప్రగడ నాగేశ్వరరావు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి దాత్రి నారాయణుడికి, తులసీ మాతకు వివాహాన్ని భక్త జన సమూహం నడుమ కన్నుల పండుగగా తులసి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగేశ్వరరావు శర్మ మాట్లాడుతూ కార్తీక మాసంలో మహా విష్ణు స్వరూపమైన ఉసిరిక వృక్షానికి , తులసీ మాతకు కళ్యాణం నిర్వహించడం విశేషమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్, దీన బాంధవ స్వామి, కత్తెర శ్రీనివాస్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్, రామ భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు వాహనాల వేలం

*ఏటూర్‌నాగారం, నవంబర్ 13, ప్రభాతవార్త:*

స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వేల కేసుల్లో సీజ్ అయిన వాహనాలను నేడు (14-11-2024) న వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో ఒక కారు, రెండు ఆటోలు, 10 ద్విచక్రవాహనాలను వేలం వేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల దారు వాహన ధరలో 50 శాతం డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.

# హమాలీ కార్మికులకు సమగ్ర చట్టంపై పోరాడుదాం

## -రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్

నర్సంపేట, నవంబర్ 13, (ప్రభాతవార్త

హమాలీ కార్మికులకు సమగ్ర చట్టంపై పోరాడుదాం అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ అన్నారు.బుధవారం తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టీయు) మాదన్నపేట హమాలీ కార్మికులు ఐఎఫ్టియులో చేరిక మాదన్నపేట గ్రామంలో నర్సంపేట ఎఫ్టీయు ఏరియా అధ్యక్షులు బరిగల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశానికి తెలంగాణ హమాలీ అండ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శివారపు శ్రీధర్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంగుల దయాకర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా హమాలీ కార్మికులుగా ప్రధానంగా గోదాము ఇతర మిల్లులో పనిచేసే అటువంటి కార్మికులకు సమగ్రమైనటువంటి చట్టం లేదని కార్మికుల సంక్షేమ కోసం ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు ఇప్పటికే అనేక పోరాటాలు నిర్వహిస్తుందని కార్మికులు తమ హక్కుల కోసం సంఘటితంగా ఉద్యమించినప్పుడే హక్కులు సాధించబడతాయని కార్మికులను ఐక్యం చేసే దిశగా వారి హక్కులు సాధించే దిశగా ఐఎఫ్టియు నిరంతరం పోరాడుతుందని అన్నారు.బుధవారం మాదన్నపేట గ్రామంలో చేరినటువంటి కార్మికులను హమాలీ మిల్స్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు అనుబంధ సంఘంములోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో చేరిన వారు మారెపాక బాలు,గుండె ప్రేమ్ కుమార్, వేములపల్లి రాజు, మారెపాక బాలు, గిరబోయిన అశోక్, గోల్కొండ శ్యామ్ రాజు, తిప్పాల కుమారస్వామి, దండు రాజు, కొప్పుల రాము, దండు కుమారస్వామి, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఆకుల వెంకటస్వామి, జిల్లా నాయకులు కానుగుల రంజిత్, ఆకుతోట రాజు, గడ్డం నర్సయ్య వీరి నాయకత్వంలో 40 హమాలీ కార్మికులు చేరారు.




## బిజెపి మండల స్థాయి కార్యశాలలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట, నవంబర్ 13, (ప్రభాతవార్త

నర్సంపేట టౌన్లో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 మండల స్థాయి కార్యశాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.బుధవారం నర్సంపేట టౌన్లో నర్సంపేట టౌన్ పార్టీ సంస్థాగత ఎన్నికల అధికారి కట్ల రామచంద్ర రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 మండల స్థాయి కార్యశాలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నర్సంపేట టౌన్ నుండి సుమారు 4500పై చిలుకు ఓట్లను వేసి అలాగే ఇప్పుడు నర్సంపేట టౌన్ నుండి సుమారు 5000 సభ్యత్వాలు చేసి నర్సంపేట పట్టణం భారతీయ జనతా పార్టీని హక్కున చేర్చుకుంది అని చెప్పారు.ఇప్పటివరకు మనమందరం కలిసి నర్సంపేట నియోజకవర్గంలో 22,500 సభ్యత్వాలు చేపించడం జరిగింది అని చెప్పారు.అదే ఉత్సాహంతో ముందు జరగబోయే భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకుందాం అని చెప్పారు.టౌన్లోని అన్ని 31 బూత్లలో కనీసం 100 సభ్యత్వాలు చేసే విధంగా అందరూ సమన్వయంతో కలిసి కట్టుగా పని చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంస్థాగత ఎన్నికల జిల్లా సహాధికారి గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట నియోజకవర్గ సభ్యత్వ ప్రముఖ్ వడ్డేపల్లి నర్సింహరాములు, నర్సంపేట కాంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, జిల్లా ఎస్టీ మోర్చ అధ్యక్షులు బానోతు వీరన్న, ఎస్సీ మోర్చ జిల్లా కో కన్వీనర్ కునమల్ల పృథ్వీరాజ్, పట్టణ కౌన్సిలర్ బోడ గోల్య, మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, గూడూరు సందీప్, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, యువ మోర్చ నాయకులు, సీనియర్ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ కరాటే పోటీలో బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట, నవంబర్ 13, (ప్రభాతవార్త

అంతర్జాతీయ కరాటే పోటీల్లో బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ అన్నారు. 24వ ఎఫ్ఎస్కేఏ వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ హన్షి హస్సన్ ఇస్మాయిల్ వారి ఆధ్వర్యంలో నవంబర్ 7 నుంచి 10వ తేదీల్లో గోవాలో నిర్వహించిన పోటీల్లో వివిధ విభాగాలలో బాలాజీ టెక్నో స్కూల్కి చెందిన 5 గురు విద్యార్థులు పాల్గొని 4బంగారు పథకాలు, 2 వెండి పథకాలు, 1 కంస్య పథకం సాధించినట్లు ఈ పోటీల్లో వివిధ దేశాలకు సంబందించిన విద్యార్థులు పాల్గొన్నట్లు వారు పేర్కొన్నారు. 14 సంవత్సరాల విభాగంలో ఆరెంజ్ బెల్ట్ ఎం.సాద్విక్ గోల్డ్మెడల్, ఎల్లో బెల్ట్ 14 సంవత్సరాల విభాగంలో పూల్ ఏ విభాగంలో ఎం.ఈశ్వర్ప్రసాద్ కాటా గోల్డ్ మెడల్, , 15 సంవత్సరాల విభాగంలో పూల్ ఏ విభాగంలో ఎస్.హేమంత్ కాటా సిల్వర్, కుమ్కి సిల్వర్ గ్రీన్ బెల్ట్, బీ.లక్ష్మి ప్రసాద్ కాటా గోల్డ్ మెడల్ సాధించారు. బ్రౌన్ బెల్ట్ పూల్ ఏలె ఏ.రాంచరణ్ కాటా గోల్డ్ మెడల్ సాధించారు. ఈ మెడల్స్ సాధించిన విద్యార్థులను బాలాజీ విద్యా సంస్థల అధినేత చైర్మన్ డా.ఏ.రాజేంద్రప్రసాద్రెడ్డి, సెక్రటరి రాజేశ్వర్రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్లు అభినందించారు. ఈ విద్యార్థులను ఉద్దేశించి బాలాజీ విద్యార్థుల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో ముందుండాలని వివరిస్తూ ముఖ్యముగా కరాటే అనేది ప్రతి ఒకరికి ఆత్మరక్షణకు తోడ్పడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

చెన్నారావుపేట, నవంబర్ 13, (ప్రభాతవార్త

పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్రెడ్డి అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్లో నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు శారీరకంగా మానసికంగా క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కర్ణాకర్, పీఈటీ పొన్నం రమేష్, రాజు, అల్లంనేని రవి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం ఎన్నిక

మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్13,(ప్రభాతవార్త):

మహబూబాబాద్ జిల్లా తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం నూతన కమిటీని సెంట్రల్ కమిటీ సభ్యులు ఎన్.రవీందర్రెడ్డి, కుమార్యాదవ్ల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రైతువేదికలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిఎఒ జిల్లా అధ్యక్షునిగా జక్కుల ఉదయ్కుమార్, అసోసియేట్ ప్రసిడెంట్గా చాయరాజ్, సెక్రటరీగా వీరాసింగ్, ట్రెజరర్గా రాంజీ, ఉపాధ్యక్షులుగా మాలిక్, శ్రీదేవి, జాయింట్ సెక్రటరీలుగా మహేందర్, యాస్మిన్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎన్.తిరుపతిరెడ్డి, జావిద్ఖాన్, కల్చరల్ సెక్రటరీలుగా మురళిమోహన్, నర్సింహరావు, పబ్లిసిటి సెక్రటరీగా మోహన్, సెంట్రల్ ఈసి మెంబర్గా కె.ఎస్ కుమార్యాదవ్, జిల్లా ఈసీ మెంబర్లుగా రామారావు, రాంబాబులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందున సంఘం సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఈ సందర్బంగా తన ఎంపికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## తప్పిదాలు లేకుండా సర్వే సమర్ధవంతంగా నిర్వహించాలి -డీపీవో కల్పన

చెన్నారావుపేట, నవంబర్ 13, (ప్రభాతవార్త

ఎలాంటి తప్పిదాలు లేకుండా సర్వే సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి కల్పన అన్నారు. సామాజిక ఆర్థిక కుల గణన సర్వే ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకునేందుకు డీపీవోతో పాటు మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ మండలంలోని అమృతండా, బోజెర్వు, పదహారుచింతల్, చెరువుకొమ్ముతండా, తిమ్మరాయిపహాడ్, గొల్లపల్లి, గొల్లబామతండా, సూర్యాపేటతండా, అమీనాబాద్ గ్రామాలను బుదవారం సందర్శించారు. ఎన్యూమరేటర్ల వద్ద ఉన్నటువంటి సర్వే పత్రాలను వారు పరిశీలించారు. సర్వే ఎలా కొనసాగిస్తున్నారో వారిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందించారు. ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల మేరకు సర్వే కొనసాగించాలన్నారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబం తప్పిపోకూడదన్నారు. ప్రజలతో మర్యాదగా ఉంటూ వారి నుండి వివరాలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్రాజు, సూపరిండెంట్ ఆయాషపర్వీన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## నేటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్కుమార్

జనగామ టౌన్, నవంబరు 13 (ప్రభాతవార్త :


ఈనెల 14నుంచి 20వ తేదీ వరకు జిల్లాకేంద్ర గ్రంథాలయ జనగామలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రత్యేకాధికారి, అదనపు కలెక్టర్ పింకేష్కుమార్ తెలిపారు. ఈనెల 14న ఉదయం 10.30గంటలకు జాతీయ పతాకావిష్కరణతో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 15వ తేదీన పుస్తక ప్రదర్శన, సభ్యత్వ నమోదు 16న ఇంటర్నెట్ బుక్స్పై వ్యాసరచన పోటీలు, 17న ఆదివారం జనగామ రచయితల సంఘం చే కవి సమ్మేళన కార్యక్రమం, 18న పర్యావరణం పచ్చదనంపై చిత్రలేఖనం, 19న మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళలు బాలికలకు రంగోలి పోటీలు 20వ తేదీ ముగింపు సమావేశంలో బహుమతుల ప్రధాన ఉత్సవం కార్యక్రమాలు ఉంటాయన్నారు. వ్యాసరచన చిత్రలేఖనం పోటీలకు ప్రతీ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు మాత్రమే పాల్గొనవలసి ఉంటుందని రంగోలి పోటీలకు పదిమందికి మించకుండా ప్రతీ పాఠశాల నుంచి ఒక గ్రూపు మాత్రమే పాల్గొనాలని అన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల పేర్లను ఈనెల 14వ తేదీలోగా ఎం.సుధీర్ కార్యదర్శి గ్రంథాలయ అధికారికి పంపించాల్సిందిగా కోరారు. ఈకార్యక్రమంలో పురప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# కూలిపోయే భవనాలకు కలర్ ఫుల్ రంగులు

ప్రభాతవార్త పోచమ్మ మైదాన్

కార్పొరేషన్ గ్రేటర్ వరంగల్ మహానగరంలో ఒకవైపు లెక్కకు మించిన అక్రమ భవన నిర్మాణాలు పూర్తి అవుతున్నా పట్టించుకునే అధికారులే లేరు. మరోవైపు స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతున్న గ్రేటర్ వరంగల్ నగరంలో దాదాపు వేల సంఖ్యలో 80 ఏండ్ల కు పైబడిన పాత భవనాలు ఉన్నాయి. కాగా ఈ భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. దాదాపు కొన్ని ఏండ్ల క్రితం నిర్మించిన పాత భవనాలకు ఇనుప ఊచలు కట్టెతో కూడిన దూలాలను అమర్చిన పై కప్పు మట్టి డంగు సున్నంతో గోడలను నిర్మించిన భవనాలు వర్షాలకు నాని ఎండకు ఎండి భవనాల పై కప్పు బిచ్చులుగా రాలిపోవడం.. గోడలు నాణి పగుళ్లు ఏర్పడి ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. దీంతో పాత భవనాలు ఉన్న ప్రాంతాలలో స్థానిక ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలైన వరంగల్ చౌరస్తా ప్రధాన రహదారి వెంట ఈ పాత భవనాలు ఎక్కువగా ఉన్నాయి. గతంలో మండి బజార్ చార్ బౌలీ, శివనగర్ చింతల్, కాశిబుగ్గ తో పాటు ట్రై సిటీ లోని పలు ప్రాంతాలలో రాత్రికి రాత్రి పాత భవనాలు కుప్పకూలి కొంతమంది అభాగ్యులు మరణించిన విషయం అందరికి తెలిసిందే. దీంతో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు తోపాటు బల్దియా అధికారులు మరణించిన కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. కాగా ఈ సంఘటనలు జరిగాక పత్రికల్లో వార్తలు వచ్చాక బల్దియా పెద్దలకు ప్రతి సంవత్సరం వర్షాకాలం రాగానే పాత భవనాలు గుర్తుకొస్తాయి. దీంతో హుటాహుటిన సమీక్షా సమావేశాలు నిర్వహించడం తద్వారా అధికారులకు పాత భవనాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేయమనడం పరిపాటిగా మారింది. దీంతో పెద్దల ఆదేశాల ప్రకారం పాత భవనాల యజమానులకు నోటీసులు జారీ చేసి అక్కడక్కడ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. యధాతథంగా నోటీసులు అందుకున్న పాత భవనాల యజమానులు వెంటనే స్థానిక కార్పొరేటర్లు, నాయకులను సంప్రదించి భవనాలను కూల్చివేస్తే కిరాయి దారులు ఇచ్చిన లక్షల్లో అడ్వాన్సులు.. వేలల్లో వస్తున్న నెలసరి కిరాయిలు కోల్పోతామని కొందరు యజమానులు వారికి తెలుపగా బల్దియా అధికారులతో స్థానిక నాయకులు కుమ్మక్కయి మామూళ్ల తో యజమానులకు కలర్ఫుల్ సలహా లు ఇచ్చారని దీంతో నోటీసులు అందుకున్న యజమానులు కాస్త కూలిపోయే భవనాలకు మరమ్మత్తులు చేయించి ఖరీదైన కలర్లు వేయించి అందంగా తీర్చిదిద్దారు. కానీ ఈ భవనాలు ప్రమాదవశాత్తు కూలిపోతే ఊహించని ప్రాణ నష్టం.. ఆస్తి నష్టం తప్పదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ అనుకోని సంఘటన జరిగి నష్టం వాటిల్లితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. వరంగల్ నగరంలోని 12, 27, 24, 23, 22, తోపాటు ముఖ్యంగా 25..28 డివిజన్ల పరిధిలో ప్రధాన రహదారి గుండా అత్యంత రద్దీ ప్రాంతాలలో పాత భవనాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుత కాలంలో వానాకాలం లోనే వర్షాలు పడుతున్నాయని అనుకుంటే పొరపాటే ఇటీవల తుఫాన్ హెచ్చరికలు పదేపదే జారి అవుతున్నాయి. అందుచేత ఇప్పటికైనా బల్దియా పెద్దలు చొరవ తీసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలు జారీచేసి వారిని మేలుకొలిపి స్థానిక నేతలు ముడుపులకు ఆశపడకుండా పాత భవనాలు యజమానులకు అవగాహన కల్పించి వారికి ప్రభుత్వం ద్వారా కొంత వెసులుబాటు కల్పించి కూలిపోయే పాత ఎండ్లనాటి భవనాల కూల్చివేతలు పూర్తిస్థాయిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని యజమానులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు.




## గ్రూప్3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి**

**వివిధ స్థాయి అధికారులకు పరీక్షల నిర్వహణ పై శిక్షణ.**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్.**

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్

కార్పొరేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమ న్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు.జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లా నుండి 11232 మంది గ్రూప్3 పరీక్షలు వ్రాయనున్నారని, అందుకు గాను జిల్లాలో 28 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షల విజయవంతానికి కమీషన్ సూచనల మేరకు అభ్య ర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ స ఇంచార్జ్ విజయలక్ష్మి రావు, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ విశ్వ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.






## మంత్రి చేతుల మీదుగా కోటి దీపోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్

కార్పొరేషన్ చరిత్రకు నిలయమై వరంగల్ నగరంలో గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమీతుడైన శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానం యందు కార్తీక మాస ఉత్సవాలు ఎంతో వైభవోపేతంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కార్తీక



పౌర్ణమి పురస్కరించుకొని సాయంత్రం 6 గంటలకు గోవిందాద్రి కొండపై అనంత కోటి దీపోత్సవం తోపాటు జ్వాలాతోరణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బుధవారం శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ చేతుల మీదుగా అనంత కోటి దీపోత్సవ గోడ పత్రిక ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్ తోపాటు మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ బాబు, యెలుగం సత్యనారాయణ, మైనార్టీ నాయకుడు ఎండి అయుబ్, తోట హరీష్. సిలువేరు శ్రీనివాస్, . సయ్యద్ వసీం, ఆలయ అర్చకులు వరయోగుల లక్ష్మణస్వామి. వరయోగుల ప్రసాద్. వరియోగుల మురళీ కృష్ణ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ వైతాళికుడు కాళోజి నారాయణరావు

హసన్ పర్తి, నవంబర్ 13, ప్రభాత వార్త.

వి6 తీన్మార్ గ్రేటర్ వరంగల్ 1 వ డివిజన్ లోని ఎరగట్టు గుట్ట జంక్షన్ వద్ద ప్రజా కవి గొప్ప సాహితి వేత్త తెలంగాణ ఉద్యమ కారుడు పద్మ విభూషన్ కాళోజి నారాయణ రావు గారి 22 వ వర్ధంతి సంద ర్భంగా కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు బండి రజిని కుమార్, బీఆర్ ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి , 66 వ డివిజన్ అధ్యక్షుడు పావు శెట్టి శ్రీధర్, పాక్స్ వైస్ చైర్మన్ పాడి మల్లా రెడ్డి, తొట నాగరాజు, మూల దేవేందర్, నలిగేటీ అనిల్ కుమార్ పాల్గొన్నారు.



## వేరుశెనగ పంట సాగుపై అవగాహన సదస్సు వేలేరు,

నవంబర్ 13, ప్రభాతవార్త.

పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మమునూర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కృష్ణోన్నతి యోజన పథకం క్రింద నూనె గింజల పంటల నమూనా గ్రామాలుగా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామం ఎంపిక చేసుకొని వేరుశెనగ పంట సాగు పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు ప్రధాన శాస్త్రవేత్త డా. రాజన్న ముఖ్య అతిథిగా హాజరై కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న కృష్ణోన్నతి యోజన పథకం భాగంగా వేరుశెనగ మరియు ప్రొద్దు తిరుగుడు పంటలను సాగు చేసి సుస్థిరత సాధించాలని కోరారు. ప్రస్తుతం భారత దేశం ఇతర దేశాల నుండి 57 శాతం వంట నూనెలను దిగుబడి చేసుకుంటుంది, కాబట్టి వేరు శెనగ మరియు ప్రొద్దు తిరుగుడు పంటలలో సుస్థిరత సాధించి దిగుబడి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా సేద్య విభాగపు శాస్త్రవేత్త ప్రస్తుతం వేరుశెనగ పంట పూత దశలో ఉన్నందున జిప్సం ఎకరానికి 200 కేజీల వేయాలని కోరారు. ఆ తర్వాత ఈ కార్యక్రమంలో భాగంగా సస్య రక్షణ శాస్త్రవేత్త డా. రాజు ప్రస్తుతం వేరుశెనగ పంటలో పొగాకు లద్దే పురుగు, ఆకుముడుత మరియు కొల్లార్ రాట్ ఆశించే అవకాశం ఉన్నందున సస్య రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. చివరగా శాస్త్రవేత్త రైతులు అడిగిన సమస్యలకు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సుమారుగా వంద మంది వేరు శెనగ రైతులు మరియు యంగ్ ప్రొఫెషనల్ సాయి చంద్ పాల్గొన్నారు.



# గ్రూప్-3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

## -టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే గ్రూప్-3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని టీజీపీఎస్సీ చైర్మన్ ఎం.మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్ కార్యాలయం నుంచి టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి ఈనెల 17,18తేదీల్లో జరగనున్న గ్రూప్-3 పరీక్ష ఏర్పాట్లపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పాల్గొన్నారు.



ఈసందర్భంగా టీజీపీఎస్సీ చైర్మన్ మాట్లాడుతూ ప్రతీ కేంద్రంలో సీసీ కెమెరాలను, బయోమెట్రిక్ అటెండెన్స్, పోలీస్‌బందోబస్తు చేపట్టాలని, 144సెక్షన్ అమలుచేస్తూ పరీక్షా కేంద్రానికి 3కి.మీ. పరిధిలోని జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలన్నారు. కుర్చీలు, బెంచీలు, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలని, పారిశుధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాలకు ఆర్‌టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటివి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపీరామ్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

*జనగామ టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త :*



త్రిపుల్ ఐటీ బాసరలోని అమ్మాయి అనుమానాస్పద మృతిపై న్యాయం చేయాలని వెళ్లిన ఏబీవీపీ కార్యకర్తలపై జరిగిన దాడిని ఖండిస్తూ ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేశారు. ఈసందర్భంగా జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ అనుమానాస్పద స్థితిలో మృతిపై విచారణ చేయకుండా కనీసం తల్లిదండ్రులకు చెప్పకుండా ఒక అమ్మాయి మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపించడం ఎంతవరకు సరైందని ప్రశ్నించారు. ఘటన తెలుసుకున్న ఏబీవీపీ కార్యకర్తలు అమ్మాయికి న్యాయం జరగాలని అడిగేందుకు వెళ్లితే అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది కార్యకర్తలపై విచ్చలవిడిగా కర్రలతో దాడిచేయడానికి ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఘటన జరిగి రెండురోజులు కావస్తున్నా ప్రభుత్వం దానిపై స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యార్థులపట్ల విద్యపట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. ఇప్పటికైనా అమ్మాయి అనుమానాస్పద మృతిపై విచారణ జరిపించి న్యాయం చేయాలని, అలాగే విద్యార్థి కార్యకర్తలపై దాడి చేసిన సెక్యూరిటీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ హెచ్చరిస్తుందన్నారు. లేనియెడల రాబోయే రోజుల్లో సంఘటనపై రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తిక్, దొంగోని వంశీ, దేవులపల్లి నితీష్, మహేందర్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి పుస్తె మట్టెలు బహుకరణ

*బచ్చన్నపేట, నవంబరు 13 ప్రభాతవార్త :*

మండలంలోని పడమటి కేశ్వాపూర్ గ్రామానికి చెందిన రాగురొప్పుల పద్మ-ఆనందం ల కుమార్తె అశ్విని వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ వారు పుస్తెమట్టెలు అందించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమది నిరుపేద కుటుంబం అని, తమ బిడ్డ పెళ్లికి సాయం చేయగలరని ఫౌండేషన్ బృందానికి తెలుపగా ఫౌండేషన్ యాజమాన్య నిడిగొండ నరేష్‌కుమార్, నూకల భాస్కర్‌రెడ్డి వెంటనే స్పందించి బుధవారం ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఆముదాల భూపాల్‌రెడ్డి, గణేష్ ద్వారా వారి నివాసానికి వెళ్లి అందించారు. అడిగిన వెంటనే పుస్తె, మట్టెలు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గొట్టె చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సందర్శించిన డీఎంహెచ్‌ఓ

*పాలకుర్తి, నవంబరు 13 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో జనగామ జిల్లా డీఎంహెచ్‌ఓ డాక్టర్ మల్లికార్జునరావు పాలకుర్తి మండలకేంద్రంలోని యుపీహెచ్‌సీని బుధవారం తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఇమ్యునైజేషన్ బకాయిలు సాధారణ డెలివరీలు, ఏబీహెచ్‌ఎ కార్డులు, యుపీహెచ్‌సీ పాలకుర్తిలో ఎన్‌సీడీ స్క్రీనింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. మండల వైద్యాధికారి డాక్టర్ సిద్ధార్థరెడ్డి, డా.స్ఫూర్తి, స్పందన, సూపర్‌వైజర్లు, అన్ని పీహెచ్‌సీల సిబ్బంది పాల్గొన్నారు.

## కోడూరు శివకుమార్‌గౌడ్ ఆర్థికసాయం

*బచ్చన్నపేట, నవంబరు 13 ప్రభాతవార్త :*



పేదింటి పెళ్లికి పెద్దన్నలా ఆదుకున్న కోడూరు శివకుమార్‌గౌడ్ కొన్నె గ్రామానికి చెందిన చీర మహేందర్-మాధవి పుత్రిక అక్షయ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి వారికి పెళ్లి కానుకగా రూ.5వేలు ఆర్థికసాయంను కోడూరు శివకుమార్ అందచేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్గ సిద్ధిరాములు, తాటికొండ నరసింహచారి, చెవిటి శ్రీకాంత్, చిలుక శ్రీకాంత్, పసుల కిష్టయ్య, పేర్న రాజకుమార్, మైల బలరాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనవధూవరులను ఆశీర్వదించిన కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి

*జనగామ, నవంబరు 13 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలో జరిగిన నర్మెట మండలం వెల్దండ గ్రామానికి చెందిన మందశోభ-కృష్ణారెడ్డిల కుమారుడు వాసుదేవరెడ్డి-రమ్య వివాహానికి కాంగ్రెస్‌పార్టీ యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, నర్మెట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మిద్దెపాక సిద్దులు, అంజయ్య, బనుక సిద్దిరాజ్, మేరుగు బాలరాజు, దాసరి క్రాంతి, మచ్చ ప్రవీణ్, పర్వతాలు, ప్రకాష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## గర్భకోశ వ్యాధుల నివారణకు ఉచిత పశువైద్యశిబిరం

*పాలకుర్తి, నవంబరు 13 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలంలోని రాఘవాపురం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు నిర్వహించారు. ఈశిబిరంను మండల పశువైద్యాధికారి డా.దేవిరెడ్డి అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులనుద్దేశించి మాట్లాడుతూ లింగనిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడదూడలు మాత్రమే పుడుతాయని దీనిని రైతులు సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిభిరంకు వచ్చిన పాడి పశువులకు మండల పశువైద్యాధికారి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈశిబిరంలో 58పశువులు రాగా 26ఎదకురాని 23దూడలకు నట్టల నివారణ మందులు, 4 గేదెలకు కృత్రిమ గర్భధారణ, 14గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు వేయడం జరిగిందన్నారు. శిబిరంలో జేవివో శివప్రసాద్, గోపాలమిత్ర సూపర్వైజర్ వై.రాజేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, గోపాల మిత్రులు చిక్కుడు సమ్మయ్య, రాగిరి సమ్మయ్య, మధుమోహన్, ఎ.వెంకటయ్య, పశువైద్యసిబ్బంది పాషా, గ్రామ పాడిరైతులు పాల్గొన్నారు.

## చిన్న రాయిగూడెంను గ్రామ పంచాయతీగా చేయాలి

### - సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:*



మణుగూరు మున్సిపాలిటీలోని చిన్నరాయి గూడెంను గ్రామపంచాయతీగా చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన బుధవారం చిన్నరాయిగూడెం గ్రామంలో నిర్వహించిన సీపీఐ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనేక రకాల సమస్యలతో అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామం ఉందని, ఎంతో మంది నిరుపేదలు గ్రామంలో ఉన్నారని వారికి ఉపాధి హామీ పనిలేక ఇబ్బందులు పడుతన్నారని అన్నారు. మణుగూరు మున్సిపాలిటీ నుంచి గ్రామాన్ని విడదీసి గ్రామ పంచాయతీగా చేయాలని అప్పుడే ఉపాధి హామీపనులతో పాటు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సీపీఐ వంద సంవత్సరాల వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గ్రామ శాఖ పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీపీఐ నాయకులు మున్నా లక్ష్మీకుమారి, సొందే కుటంబరావు, దుర్గ్యాల సుధాకర్ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:*

ఇటీవల పాల్వంచ కేటీపీఎస్-7స్టేజ్‌లో నిర్వహించిన టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్టు కబడ్డీ, ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ జట్టు పుట్‌బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ద్వితీయస్థానం కైవసం చేసుకున్న సందర్భంగా మంగళవారం బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న తన కార్యాలయంలో ప్రత్యేకంగా క్రీడాకారులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను సంస్థ ఎల్లవేళలా ప్రోత్సహిస్తుందన్నారు. అన్ని హంగులతో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసిందని, ఉద్యోగుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యతనిస్తుందన్నారు. డీఈ సత్యనారాయణ మూర్తి, స్పోర్ట్స్ సెక్రటరీ కల్తి నర్సింహారావు, డి.రమేష్, పి.రవితేజ, పిహెచ్.ప్రశాంత్, బి.హేమ్లా, సిహెచ్ సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణతోనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

**ఎంఆర్‌పిఎస్ నేత మంద కుమార్ మాదిగ**

చెన్నారావుపేట, నవంబర్ 13, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగ నియామకాల ప్రక్రియ ఎస్సీ వర్గీకరణతోనే జరుగాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ నేత మంద కుమార్‌మాదిగ అన్నారు. ఈ మేరకు ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి ముఖ్య కార్యకర్తల సమావేశం చెన్నారావుపేటలో బుధవారం నిర్వహించారు. ఇందులో జాతీయ నేత మంద కుమార్‌తో పాటు వేల్పుల సూరన్న, అధికార ప్రతినిధి కొర్ర భిక్షపతి, బిర్రు మహేందర్, దళితరత్న కళ్లపల్లి ప్రణయ్‌దీప్, జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సుప్రీం కోర్టు తీర్పు ఈవ్వడం జరిగిందన్నారు. ఆ తీర్పును అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రాలపై ఉందన్నారు. తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలు చేపట్టకూడదన్నారు. వర్గీకరణ సాధనకు మాదిగ కులస్తులు ఐక్యతను చాటుకోవాలన్నారు.

**-ఎంఆర్‌పిఎస్ మండల కమిటి ఎన్నిక :** అనంతరం ఎంఆర్‌పిఎస్ నూతన మండల కమిటిని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా బొమ్మెర రవీందర్; ఉపాధ్యక్షులుగా మాదాసి రమేష్, ప్రధానకార్యదర్శిగా చిలువేరు రాజశేఖర్, కార్యదర్శిగా హరీష్, ఉపాధ్యక్షులుగా జన్ను రవి, కార్యదర్శులుగా గద్దల ప్రశాంత్, రంజిత్‌లు ఎన్నికకగా కాగా ఎంఎస్‌పి మండల అధ్యక్షులుగా పుటికల ప్రభాకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోయిన నారాయణ, మేకల సదానందం, కొమురయ్య, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి నారాయణరావును దర్శంగా తీసుకోవాలి

దుగ్గొండి, నవంబర్ 13, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేశారని ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు నరేందర్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం హైస్కూల్‌లో కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది అన్న కాళోజి నినాదం నేటి యువతకు స్ఫూర్తి దాయకమన్నారు. అక్షరాన్న ఆయుదంగా మలిచి మాటల తూటాలతో ప్రజా ఉద్యమాలకు తన జీవితాన్ని దారపోసిన యోదుడు కాళోజి నారాయణ రావు అన్నారు. కవిగా రచయితగా సమాజంలోని అన్యాయాలకు, అనివీతలకు వ్యతిరేకంగా పోరాడుతూ తెలంగాణ రాష్ట్రసాధనకు పరితపించిన వ్యక్తి కాళోజి నారాయణరావు అన్నారు. ఉపాధ్యాయులు ఊర్మిల, ఇంద్రసేనారెడ్డి, రమేష్, మన్నెం బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో గుర్తు తెలియని మగ శవం లభ్యం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం గోదావరి నది సమీపంలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి లభ్యమైనట్లు పట్టణ ఎస్సై పి.వి.ఎన్.రావు బుధవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ మేరకు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ... చనిపోయి ఉన్న వ్యక్తి సుమారుగా 50 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్యలో కలిగి ఉండి, చామనచ్ఛాయా శరీర రంగు కలిగి, నలుపు తెలుపు, రంగు జుట్టు కలిగి ఉండి యెల్లో రంగు నిలువు గీతలు చొక్కాని ధరించి, గడల లుంగీతో ఉన్నాడని తెలియజేశారు. ఇతను వెంట ఒక లగేజీ బ్యాగ్ కూడా ఉందని, పైన పేర్కొన్న వ్యక్తి యొక్క తాలూకా కుటుంబసభ్యులు కానీ, బంధువులు అతనికి కావాల్సిన స్నేహితులు కానీ గుర్తు పట్టిన యెడల భద్రాచలం పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 8712682106ను సంప్రదించాలని కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## రామయ్య సేవలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మరియు కమిషన్ సభ్యులు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని బుధవారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన చైర్మన్ మరియు కమిటీ సభ్యులకు దేవస్థానం



కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, అర్చక స్వాములు మేళతా ళాలతో ఘనంగా స్వాగతం పలికారు. బలిపీఠం వద్ద పూజలు జరిపి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీతాయారమ్మ వారిని, శ్రీఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి పట్టు వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏవో రాంబాబు, ఏఈఓ శ్రవణ్ కుమార్,ఏసీఎంఓ రమణయ్య, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఏటీడీవో చంద్రమోహన్, తహసిల్దార్ శ్రీనివాస్, దేవస్థానం పర్యవేక్షకుడు సాయిబాబా, ఆర్ఐ నరసింహారావు పాల్గొన్నారు.

## వర్క్‌బుక్స్ ముద్రణకు టెండర్‌ల ప్రక్రియ పూర్తి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల గిరిజన ప్రాథమిక, ఆశ్రమం పాఠశాలలో విద్యనభ్యసించు విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థిని, విద్యార్థులకు సులభంగా పాఠ్యాంశాలు అవగతం చేసుకొని సులభంగా విద్య నేర్చుకోవడానికి అనువుగా వర్క్ బుక్స్ ముద్రించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాఠశాలలకు సరఫరా చేయడానికి టెండర్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం తన చాంబర్‌లో వర్క్ బుక్స్ ముద్రించె ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో, కమిటీ సభ్యుల సమక్షంలో టెండర్ ప్రక్రియ ప్రారంభించామని టెండర్లో అతి తక్కువ రేట్ కోడ్ చేసిన ఏజెన్సీలకు వర్క్ బుక్స్ ముద్రించ డానికి అవకాశం కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. టెండర్ ప్రక్రియలో ఎంపిక చేయబడిన యజమానులు 3,4,5వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్, గణితం వర్క్ బుక్స్ 5151 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాఠశాలలకు, ఖమ్మం జిల్లాలో 460 వరకు బుక్స్ ముద్రణ చేసి అందిస్తారని వాటిని ఏటిడిఓల ద్వారా సంబంధిత పాఠశాలలకు సరఫరా చేసి విద్యార్థిని,విద్యార్థులకు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, డిఎంజిసిసి సమ్మయ్య, ఏటీడీఓ అశోక్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది, ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం, పాల్వంచ మండలాల ప్రింటింగ్ ప్రెస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## గంగపుత్రలకు జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని వినతి

నర్సంపేట, నవంబర్ 13, ప్రభాతవార్త



బీసీ కమిషన్‌కు నర్సంపేట గంగపుత్ర సంఘం నాయకులు బీసీ కులాలకు జరుగుతున్న మోసంను స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి కావలసిన రిజర్వేషన్‌ను పెంచాలి జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ బీసీలలో ఏ, బీ, సీ, డీలకు వాటప్రకారం రిజర్వేషన్ కల్పించాలి అని వినతిపత్రం సమర్పించారు. బీసీ ఏ కులానికి జరుగుచున్న కుట్రలను,కులస్తులు గమనించాలని ఇతర కులస్తులను బీసీ ఏ కులంలో చేర్చరాదని వారు కమిషన్ చైర్మన్ బుసని వెంకటేశ్వరరావుకు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారు గుంటి కిషన్, ఎర్రబోయిన కిషన్, జీజుల సాగర్, పూస ఏకాంబరం, డా.బయ్య సాంబమూర్తి, గుంటి సురేందర్ పాల్గొన్నారు.

## రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శిగా మంచాల వెంకటేశ్వర్లు

నర్సంపేట, నవంబర్ 13, ప్రభాతవార్త



రిపబ్లికన్ ఆఫ్ ఇండియా(ఆర్‌పిఐ) బొజ్జ తారకం- తెలంగాణ రాష్ట్ర పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శిగా మంచాల వెంకటేశ్వర్లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య ఉత్తర్వులు జారీ చేస్తూ జన్ను సాంబయ్య మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనారిటీ వర్గాల ప్రజల సాంఘిక ఆర్థిక రాజకీయ సమానత్వం కొరకు నిత్యం ప్రజల పక్షాన పనిచేస్తూ అంబేద్కర్ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్న మంచాల వెంకటేశ్వర్లు సేవలను గుర్తించి రిపబ్లికన్ ఆఫ్ ఇండియా బొజ్జ తారకం తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకత్వం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శిగా మంచాల వెంకటేశ్వర్లను నియమించారన్నారు. ముఖ్యంగా భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతగా ఆ దిశగా పని చేయుస్తూ మనువాదుల కుట్ర కుతంత్రాలను దాడులను అరికడుతూ బహుజన వర్గాల ప్రజలకు రాజ్యాంగ ప్రత్యేకత తెలుపడానికి ఈ నెల 26 నుండి జనవరి 26 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కొరకు సభలు సమావేశాలు నిర్వహిస్తూ అందులో భాగంగా ఈనెల 30న నర్సంపేట పట్టణంలో ప్రజ్ఞ జూనియర్ కాలేజీలో రాజ్యాంగం పరిరక్షణ ఉమ్మడి జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ప్రజలని రాజకీయ చైతన్య వంతుల్ని చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ఖానాపురం, నవంబర్ 13, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని మసీద్ ప్రాంతంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నర్సంపేట నుండి గూడూరు వైపుకు వెళుతున్న కారు మండల కేంద్రానికి చెందిన పర్స సతీష్ ఈ నెల 17వ తేదిన తన కూతురు వివాహం పెట్టుకోగా పెండ్లి కార్డులు పంచి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో అతివేగంతో వస్తున్న కారు డీకొట్టడంతో సతీష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

## కమలాపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*మంగపేట నవంబర్13, ప్రభాత వార్త*



ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ బడే నాగ జ్యోతి ఆదేశాల మేరకుసీ ఎం ఆర్ ఎఫ్ చెక్కును అందించిన ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఈరోజు ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామంలో గుద్దేలుగులపల్లిలో నివాసం ఉంటున్న కమలాపురం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామ రైతు కమిటీ అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి గారి సతీమణి గారు పి కవిత గారికి సీ ఎం ఆర్ ఎఫచెక్ ను,ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ గ్రంథాలయ చైర్మన్ శ్రీ పోరిక గోవింద్ నాయక్ మంగపేట మండల ఇన్చార్జ్ తుమ్మ మల్లారెడ్డి చేతుల మీదిగ వారికి అందివ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, ఎస్.కె కుర్బాన్ అలీ, డైరెక్టర్ సిద్దం శెట్టి లక్ష్మణ్ రావు ,జిల్లా నాయకులు తాటి క్రిష్ణ, ,గ్రామ కమిటీ సభ్యులు,మండల నాయకులు , జిల్లా నాయకులు, సోషల్ మీడియా ఇన్చార్జ్ లు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జోనల్ క్రీడలలో జాకారం విద్యార్థుల ప్రతిభ

### కబడ్డీ అండర్ 19లో విజేత

### డాక్టర్ రాములు ఆధ్వర్యంలో వైద్య సేవలు

*ములుగు, నవంబర్ 13, (ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల క్రీడల కాళేశ్వరం జోన్ పోటీలు జాకారం గురుకులంలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జాకారం గురుకులం ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనసాగుతుండగా, వివిధ గురుకులకు చెందిన క్రీడాకారులు వివిధ రంగాల పోటీల్లో పాల్గొనగా, గెలుపు కోసం పి ఈ డి పీఈటీలు శిక్షణ మెలుకువలు అందించి గెలుపు కోసం కృషి చేశారు. ఈ పోటీల్లో జాకారం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కబడ్డీ అండర్ 19 లో జాకారం విద్యార్థులు విజేతగా నిలువగా, అండర్ 14 లో ఏటూరు నాగారం విద్యార్థులు విజేతగా నిలిచారు. అందరి అభినందనలు పొందారు. ఈ సందర్భంగా డీసీఒ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు ఫోటో ఎగ్జిబిషన్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డీసీఒలు బిక్షపతి, శ్రీనివాస్, యాదగిరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. క్రీడాకారులకు డాక్టర్ సిహెచ్ రాములు ఆధ్వర్యంలో వైద్య సేవ అందించి మందులు పంపిణీ చేశారు. వైద్య బృందం జాయినీ రాచెల్,వెంకన్న,తిరుమల,నసీమ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ క్రీడాకారులకు నాణ్యమైన భోజనంతో పాటు వసతులు ఏర్పాటు చేయడం పట్ల పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ నల్లబెల్లి సాంబయ్య పటేల్, జాకారం పాఠశాల ఉపాధ్యాయుల బృందం సురేష్ బాబు, రామ్ రెడ్డి, పిచ్చిరెడ్డి, మమత, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, భాస్కర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వంట గ్యాస్ పై అవగాహన

*మంగపేట నవంబర్13, ప్రభాత వార్త*

కమలాపురం జడ్ పీ హెచ్ ఎస్ పాఠశాల లో వంట గ్యాస్ ను సురక్షతంగా ఎలా ఉపయోగించాలో కమలాపురం హెచ్ గ్యాస్ ఏజెన్సీ ఇంచార్జి కెత్తే శ్రీనివాస్ వివరించారు.. విద్యార్థుల సందేహాలను గ్యాస్ ఏజెన్సీ వారు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం లో కమలాపురం పాఠశాల హెడ్ మాస్టర్ గడ్డి శ్రీనివాస్ ఉపాధ్యాయులు సునీత లావణ్య నాగమ్మ వేణుమాధవ్ రెడ్డి రాజేశ్వర్ రావ్, విద్యార్థులు పాల్గొన్నారు

## కస్తూర్బా పాఠశాలలో బాలల దినోత్సవం

*ములుగు, నవంబర్ 13, (ప్రభాతవార్త :*




ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం జవహర్ నగర్ లో బాలల దినోత్సవం లో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కమ్ చైర్ పర్సన్ న్యాయ సేవాధికార సంస్థ ఎస్. వి. పి. సూర్య చంద్రకళ గారు పాల్గొని మాట్లాడుతూ . జాతీయ మరియు రాష్ట్ర సూచనల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నామని ముందస్తుగా విద్యార్థులకు చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ, చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,విద్యార్థులు మంచి ఆలోచనలతో దృఢ సంకల్పం తో ఉండాలని, చదువు ఎంత కష్టం అయిన దాని తరవాత వచ్చే ఫలితాలు అంత బావుంటాయి అని చదువు కోవడం వల్ల మాత్రమే మంచి భవిష్యత్తు ఉంటుందని, గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి, ప్రాథమిక హక్కుల గురించి,.జెనరల్ నాలెడ్జ్ మీద అవగాహనా పెంచుకోవాలని, రోజు న్యూస్ పేపర్ చదివే అలవాట్లు ఏర్పార్చుకోవాలని అవగహన కల్పించారు.ఈ సందర్భంగా ఉచిత న్యాయం గురించి, హెల్ప్ లైన్ నెంబర్ 15100 అని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా హాస్టల్ లో భోజన వసతుల గురించి పరిశీలించడం జరిగింది. మరియు విద్యార్థుల కు నాణ్యమైన భోజనం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం టి. కన్నయ్య లాల్, సీనియర్ సివిల్ జడ్జి కమ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ములుగు, జే. సౌఖ్య అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. వినయ్ కుమార్, జెనరల్ సెక్రటరీ కే. సునీల్ కుమార్, న్యాయ వాదులు బి. చంద్రయ్య, మేకల మహేందర్, బానోత్ స్వామిదాస్, వెంకటాపూర్ ఎస్. ఐ. జక్కుల సతీష్, టీచర్స్ శారదా, శ్రీవాణి, సుజాత మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

*నేలకొండపల్లి, నవంబర్ 13 (ప్రభాతవార్త:*

ఇటీవల నేలకొండపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన పిట్టల భద్రమ్మ మృతిని పురస్కరించుకుని మృతురాలు కుటుంబ సభ్యులను బుధవారం పాలేరు మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందరరెడ్డి పరామర్శించారు. మృతురాలు భద్రమ్మ చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మల్లారపు లక్ష్మీబాయి మృతిని పురస్కరించుకుని మృతురాలు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అంతకు ముందు మృతురాలు మల్లారపు లక్ష్మీబాయి చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తెలంగాణ ఉద్యమకారుడు కాసాని నాగేశ్వరరావును ఆయన పరామర్శించారు. అంతేకాక, నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు వివాహం చేసుకుంటున్న నూతన వధూవరులు సిరికొండ మహేష్, స్వరూపలను ఆయన ఆశీర్వదించారు. అలాగే, సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణం నందు వివాహం చేసుకుంటున్న నూతన వధూవరులు నాగుబండి ఐశ్వర్య, ఈశ్వర్‌కృష్ణలను మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు ఎస్.కే.హుస్సేన్, కమదనపు ప్రవీణ్, లింగం యలమంద, దేశబోయిన శ్రీనివాస్, సాయిని సత్యనారాయణ, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, కోటూరి ప్రసాదు, కాసాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.






జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## రాష్ట్ర యువజన విభాగం కోశాధికారిగా కిషన్

*భూపాలపల్లి, నవంబర్ 13, (ప్రభాతవార్త*



తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర నూతన కార్యవర్గంలోకి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన యువ నాయకుడు సామాజిక సేవా దృక్పథం కలిగిన కూచన కిషన్ ప్రసాద్ ను తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన విభాగం కోశాధికారిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ ప్రసాద్ మాట్లాడుతూ పద్మశాలి ప్రగతి కోసం మరియు చేనేత కార్మికుల హక్కుల సాధన కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా పోరాటం చేస్తానని తెలిపాడు. నా నియమాకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమనాధుని సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సిసిఐ పత్తి కొనుగోళ్ళకు మూడు రోజులు సెలవులు -18వ తేదీన యధావిధిగా పత్తి కొనుగోళ్ళు

*నేలకొండపల్లి, నవంబర్ 13 (ప్రభాతవార్త:*

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని సువర్ణాపురం గ్రామంలో గల ఉషశ్రీ జిన్నింగ్ మిల్లు నందు సిసిఐ వారు ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు కేంద్రంకు వరుసగా మూడు రోజులు సెలవులు ప్రకటించారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. 15వ తేదీన గురునానక్ జయంతికి సెలవు, 16వ తేదీన వారాంతం సెలవు, 17వ తేదీన ఆదివారం సెలవు దినాలుగా ప్రకటించారని ఆయన చెప్పారు. 18వ తేదీ సోమవారం నుంచి సిసిఐ వారు యధివిధిగా పత్తి కొనుగోళ్ళు నిర్వహిస్తారని పత్తి రైతులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన చెప్పారు. సిసిఐ వారికి పత్తి అమ్ముకునే రైతులు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు కాటాలు జరిగే విధంగా పత్తి వాహనాలను తీసుకు రావాలని ఆయన చెప్పారు. సిసిఐ సాఫ్ట్‌వేర్ 6గంటల తరువాత కాటాలు తీసుకోవడం లేదని ఆయన చెప్పారు. కావునా, పత్తి రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే లాల్‌సింగ్‌తండా, గైగొళ్లపల్లి గ్రామాలలో సర్వేను తనిఖీ చేసిన ఎంపీడీవో, ఎంపీవో

*కూసుమంచి, నవంబర్ 13 (ప్రభాతవార్త) :*



కూసుమంచి మండల వ్యాప్తంగా ఇంటింటి సర్వే ముమ్మరంగా కొనసాగుతున్నట్లు ఎంపీడీవో, ఎంపీవో వేణుగోపాల్‌రెడ్డి, రాంచందర్‌రావులు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని లాల్‌సింగ్‌తండా, ఉడుతలగూడెం, గైగొళ్లపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వేను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే బృదాలకు ప్రతి గ్రామంలోని జనం అంతా సహకరించి వారి కుటుంబ వివరాలు తెలపాలన్నారు. ఆధార్ కార్డులు, పాస్ పుస్తకాలు, బ్యాంకు ఖాతా వివరాలు తదితర అంశాలకు సంబంధించిన పూర్తి సమాచారం తమవద్ద ఉంచుకోవాలని కోరారు. ఎక్కడా అవకతవకలకు తావు ఇవ్వకుండా వివరాలు నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. బుధవారం మండలవ్యాప్తంగా 1468 ఇండ్లను సర్వే చేయడం జరిగిందని, ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 20836 కుటుంబాలకు గాను 6231 కుటుంబాలు సర్వే చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవోలతో పాటు గైగొళ్లపల్లి పంచాయతీ కార్యదర్శి చంటి, లాల్‌సింగ్ తండా కార్యదర్శి మధు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన దేశవ్యాప్తంగా జరుపాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

*కురవి,నవంబర్13,ప్రభాతవార్త:*



రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కులగణను దేశావ్యాప్తంగా జరుపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని రాజోలు గ్రామంలో జరిగిన 8వ మహాసభలు నిర్వహించగా అద్యక్షవర్గంగా జక్కుల మల్లయ్య, మాలోతు కిషన్, కొమ్ము మంజుల వ్యవహరించగా సీనియర్ సభ్యులు కొంపెల్లి వీరయ్య పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశాన్ని పరిపాలిస్తున్న ప్రధాన మోడి బిజెపి ప్రభుత్వం చేసిని అభివృద్ధిని ప్రచారం చేసుకోవాలని కాని ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం సరైంది కాదన్నారు. బిజెపి ప్రభుత్వం పదేపదే కులమతాలను రాజకీయాలకు వాడుకుంటున్నప్పటికీ వెనుకబడిన కులాల అభివృద్ధి గురించి చిత్తశుద్ధి కనబరుచడంలేదని అందుకే కులగణన చేపట్టడానికి వెనుకాడుతున్నారని అన్నారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆకుల రాజు, శెట్టి వెంకన్న, కోటయ్య, సుధాకర్, వెంకన్న, మల్సూర్, వెంకనన, మనోహర్, బిక్షపతి, నాగయ్య, కృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పత్తిసాగు దినోత్సవం

*కురవి,నవంబర్13,ప్రభాతవార్త:*



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషివిజ్ఞాన కేంద్రం మల్యాల వారి ఆధ్వవర్యంలో కురవి గ్రామంలోని మేక వెంకటరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో అధిక సాంద్రత పత్తిసాగుపై బుధవారం క్షేత్రదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్యాల కృషివిజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి సాగు ద్వారా పంటకాలం డిసెంబర్ వరకు పూర్తి అవుతుందని దీని ద్వాఆర గులాబిరంగు పురుగు నుండి పంటను కాపాడుకోవచ్చన్నారు. ఈ సాగులో మొక్కల సంఖ్య 20వేల వరకు ఉంటే దిగుబడి 12 నుండి 13క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. ఈ విధానం సాగు తర్వాత ఈ స్థలంలో మొక్కజొన్న, పెసర, మినుము, బొబ్బెర పంటల సాగు ద్వారా అధిక దిగుబడి సాదించవచ్చన్నారు. అనంతరం పత్తి కట్టెలను నెలలో కలియదున్నడం షెడ్డర్ ద్వారా రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నర్సింహరావు, హార్టికల్చర్ అధికారి శాంతిప్రియ, కెవికె మల్యాల శాస్త్రవేత్తలు కిశోర్‌కుమార్, క్రాంతికుమార్ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## దైవ భక్తితోనే ప్రశాంతమైన జీవితం

*మరిపెడ,నవంబర్13,ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని దైవభక్తితోనే ప్రశాంతమైన జీవనం గడుప వచ్చని అగస్తేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్‌శర్మ అన్నారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామశివారులోని అగస్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా నిత్యఅభిషేకాలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అగస్తేశ్వర మహాముని ప్రతిష్టించిన మహిమాన్వితమైన అగస్తేశ్వర శివలింగానికి ప్రత్యక పూజలు చేస్తే పుణ్యఫలాలు లభిస్తాయన్నారు. మాసం రోజుల పాటు నిత్య అభిషేకాలు జరుగనున్నట్లు తెలిపారు. త్రేతాయుగంలో ప్రతిష్టాపన అయిన అగస్తేశ్వర స్వామిని ఈ మాసంలో దర్శించుకొని పూజలు చేస్తే సకల అభిష్టాలు నెరవేరుతాయన్నారు. కార్తీకమాసం కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడుతుందన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి కేంద్రానికి చెందిన మాసబత్తిని సతీష్ దంపతులు స్వామివారి మూలవిరాట్టుకు పంచామృత అభిషేకం నిర్వహించారు.

## చిరస్మరణీయుడు నిస్వార్థ కమ్యూనిస్టు నాయకుడు వేజేళ్ళ

*గార్ల, నవంబర్13 ప్రభాతవార్త:*



ప్రజాసమస్యల పరిష్కారం పట్ల నిత్యం ప్రజల మద్యనే ఉంటు సమస్యల పరిష్కారం దిశగా పోరాటాల సాగించిన నిస్వార్థ కమ్యూనిస్టు నాయకుడు వేజళ్ళ సైదులు రావు చిరస్మరణీయుడని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండారాజన్న అన్నారు. వేజేళ్ళ 22వ వర్ధంతి సందర్బంగా బుధవారం మండల పరిధి సత్యనారాయణపురం క్రాస్‌రోడ్డులో వేజేళ్ళ స్థూపంవద్ద మండలపార్టి ఆద్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళ్ళు అర్పించి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా పార్టి మండల కార్యదర్శి అలవాల సత్యవతి అద్యక్షతన జరిగిన వర్ధంతిసభలో ఆయన మాట్లాడారు. ఉన్నత కుటుంబంలో పుట్టిన వేజేళ్ళ ఆనాడు బయ్యారం, గార్ల మండలాలలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తు పార్టి కార్యకర్తలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తు ప్రోత్సహిస్తు పార్టి అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. మండలాలలోని రైతుల, కూలీలు, కార్మికుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీల తరుపున నిలబడి పోరాటాలు చేసి అట్టడుగు వర్గాల ప్రజలకు అండగా నిలిచారన్నారు. సత్యనారాయణపురం గ్రామంలో భూర్జువ, భూస్వామ్య వర్గాలు చేస్తున్న దోపిడిలను అరాచకాలను వ్యవసాయ కూలీలను. ప్రజలను సమీకరించి పోరాటాలు చేసిన ఘనుడు అన్నారు. ఎర్రజెండా సిద్దాంతాలను నమ్ముకొని కార్మికవర్గాల కోసం తుదిశ్వాస వరకు పోరాటాలు సాగించారన్నారు. ఆయన ఆశయాల ఆదర్శంగా తీసుకొని వాటి సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాటాలు చేయడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళ్ళు అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం బయ్యారం మండల కార్యదర్శి నంబూరి మధు, కైబాబు, జక్కసత్యం, అంబటి వీరస్వామి, నాగరాజు, మల్లయ్య, సర్వర్, ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, రమేష్, బుజ్జి, బయ్యారం మండల నాయకులు మోహన్, కార్యకర్తలు, తదితరులున్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**-మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**-మణుగూరు సీఐ సతీష్‌కుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:*

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని, ప్రతి క్కరూ సైబర్ క్రైమ్, కొత్త చట్టాల పట్ల అవగాహ కలిగి ఉండాలని మణుగూరు సీఐ సతీష్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్‌నేరాలు, డ్రగ్స్, కొత్త చట్టాలపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యంగా డ్రగ్స్ రహిత సమాజం తయారు కావాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు మాదక ద్రవ్యాలు యువతపై ఎక్కువ ప్రభావం చూపుతున్నాయని అన్నారు. అనంతరం డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. తొలుత మణుగూరు పట్టణంలో పోలీసులు, యువత, విద్యార్థులు కలిసి అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మేడా ప్రసాద్, ఎస్సై రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## 57వ గ్రంథాలయ వారోత్సవాలు

*మహబూబాబాద్ టౌన్,నవంబర్13,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని స్థానిక జిల్లా గ్రంథాలయంలో నేటి నుండి ఈ నెల 20వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయశాఖ కార్యదర్శి శ్రీలత తెలిపారు. ఈ వారోత్సవాలను పురస్కరించుకొని కళాశాల, పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించనున్నట్లు పెర్కొన్నారు. ఈ నెల 14న నెహ్రుగారి చిత్రపటం అంశంపై పాఠశాల విద్యార్థులకు ఉదయం 11గంటలకు చిత్రలేఖనం పోటీ, 15న పుస్తక ప్రదర్శన, 16న ఉదయం 11గంటలకు పాఠశాల విద్యార్థులకు దేశాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర అంశంపై వ్యాసరచన పోటీలు, మద్యాహ్నం 12గంటలకు నిరుద్యోగం-ఉపాధి కల్పనపై కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీ, 17న ఉదయం10.30గంటలకు పాఠశాల విద్యార్థులకు పుస్తక పఠనం-ప్రయోజనాలు, ఉదయం 11.30గంటలకు జాతీయ సమైక్యత-యువత కర్తవ్యం అంశంపై కళాశాల విద్యార్థులకు వకృత్వపోటీలు, 18న ఉదయం 10.30గంటలకు దేశభక్తి, జానపద గేయాలు అంశంపై కళాశాల విద్యార్థులకు పాటల పోటీ, 19న ఉదయం 10.30గంటలకు కళాశాల విద్యార్థినిలకు, మహిళలకు రంగోళి పోటీ, 20న ఉదయం 11గంటలకు ముగింపు ఉత్సవంలో బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే వారు తమతమ పాఠశాల, కళాశాలకు చెందిన దృవీకరణ పత్రాలతో హాజరుకావాలని ఒక గంట ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

## ఆంజనేయస్వామి ఆలయానికి ఇత్తడిబిందె బహుకరణ

*మహబూబాబాద్,నవంబర్13,ప్రభాతవార్త:*



మండలంలోని అమనగల్ గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయానికి మహబూబాబాద్ వైస్ ఎంపిపి ఎల్ది మల్లయ్య తన కుమారుడు ఎల్ది రామారావు జన్మదినం సందర్భంగా బుధవారం ఇత్తడి బిందె, పుసుపుకుంకుమకు ఉపయోగించి స్టాండ్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## మీసేవ యాజమాన్యం అంకితభావంతో పనిచేయాలి

*మహబూబాబాద్ టౌన్,నవంబర్13,ప్రభాతవార్త:*



మీసేవ సెంటర్ల యాజమాన్యం అంకితభావంతో పనిచేయాలని ఈడిఎం ప్రశాంత్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో మీసేవలో వచ్చే నూతన సర్వీసులు వాటి ప్రాధాన్యతపై జరిగిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ సదరంతో పాటు ధరణి, బ్యాంకింగ్, ట్రాన్స్‌పోర్ట్, కొరియర్, నాన్ అగ్రికల్చర్, ఇన్సూరెన్స్, ఈకామర్స్ సేవలపై వీఎల్ఈలకు అవగాహన కల్పించారు. మీసేవ నిర్వహకులు ఏదైనా అక్రమాలకు పాల్పడితే తగు చర్యలు తీసుకుంటామన్నారు. జిటిఎస్ డిఎం రఘుపతి, మీసేవ ఆపరేటర్లు అనిల్, నరేష్, సంతోష్, నాగేందర్, అమర్‌నాథ్, అభి, శ్రీను, మోహన్, చిరంజీవి, చందు, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలు

*బయ్యారం,నవంబర్13,ప్రభాతవార్త:*



బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ కుమారస్వామి కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు చేసిన సేవలు, రచించిన రచనల గూర్చి గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో కె.సంతోష్, అద్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రూప్3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



**ఖమ్మం, నవంబర్13, ప్రభాత వార్త:**
నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, చిన్న అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 27984 మంది గ్రూప్3 పరీక్షలు వ్రాయనున్నారని, 87 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు, పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టనునట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుకను ఆపే అధికారే లేరా?



## మండల ప్రజలు ఆరోపణలు నెల నెలా

## లక్షలు వసూళ్లు చేస్తున్న అధికారులు?

## వాగులో గుట్టలు గుట్టలుగా ఇసుక కుప్పలు

## రాత్రి పగలు అని తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా

## అక్రమ ఇసుకను అరికట్టాలని డిమాండ్ చేస్తున్న మండల ప్రజలు



**చంద్రుగొండ ప్రభాతవార్త**
చంద్రుగొండ మండలంలో అక్రమ ఇసుకను ఆపే అధికారే లేరా.. అనే ప్రశ్నకు మండల ప్రజలు సమాధానం... ఉన్నారు కానీ వారు మూడుపూల మత్తులో మునిగి తేలాడుతున్నారు అంటూ వారు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. ఇసుక మాఫియా మండలంలో సిండికేట్ గా మారి నెల నెల లక్షలలో అధికారులకు వసూలు చేసి మరి నేరుగా కార్యాలయాలకు వెళ్లే ఇచ్చేస్తూ పట్టపగలే అక్రమ ఇసుక రవాణా చేస్తూ మాఫియా సైతం లక్షల ఘటిస్తున్నారు. వివరాల్లోనికి వెళ్తే. చంద్రుగొండ మండలం లో అక్రమ ఇసుక దందాను ఆపే అధికారులే . మామూళ్ల మత్తులో వారే మాఫియాకు అండగా ఉన్నట్లు అందరికీ తెలిసిన విషయమే. ఇకపోతే . మండలంలో రేపల్లెవాడ. తుంగారం. సత్యనారాయణపురం. గానుగపాడు. తిప్పనపల్లి. మరి ముఖ్యంగా మండల ప్రధాన కేంద్రంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోయినది పట్ట పగులే స్థానిక పోలీస్ స్టేషన్ ముందు నుండి అది పోలీసుల ముందే అక్రమ ఇసుక రవాణా చేస్తున్న కూడా పట్టించుకోవడం లేదు అంటే మాఫియా కు. ఎవరు..... సహకరిస్తున్నారు చెప్పనక్కర్లేదు అనుకుంటా. అక్రమ ఇసుక రవాణా ను. అరికట్టవలసిన అధికారులే మాఫియాకు అండదండలు ఉన్నాయి. కాబట్టే మండలంలో అక్రమ ఇసుకను . ఆపే అధికారులే లేరు అని మండల ప్రజలు బహిరంగంగానే ఆరుపిస్తున్నారు. మండల కేంద్రంలోని మొత్తం. అక్రమ ఇసుక రవాణా చేసే టాక్టర్లు సుమారు 10 నుండి 20 పైగా ఉన్నట్లు సమాచారం వీరు ప్రతినెల ఒక్కో ట్రాక్టరుకు 10 నుండి 12 వేల రూపాయలు చొప్పున అధికారులకు ముట్టజపుతున్నట్లు మండల ప్రజలు బహిరంగ గా నే చర్చించుకుంటున్నారు .అధికారులు మాఫియాకు అనుకూలంగా ఉండడంతో సీతయ్ గూడెం వాగులో పట్టపగలే మాఫియా లు కూలీలతో ఇసుకను తోడేసి గుట్టలు గుట్టలుగా కుప్పలు పోసి. రాత్రి వేళలో రవాణా చేస్తున్నారు అప్పుడు అప్పుడు ట్రాన్స్పోర్ట్ అధికారులు అక్రమ ఇసుక రవాణా పై దాడులు చేస్తుంటే. మాఫియా మరొక అడుగు ముందుకేసి . ట్రాన్స్పోర్ట్ ను సైతం. వారి గుప్పిట్లో పెట్టుకున్నారు అంటే మండలంలో ఎంత ఇసుక మాఫియా జరుగుతుందో ఊహించిన అక్కర్లేదు. అస్సలు ఈ అక్రమ ఇసుకను అరికట్టవలసిన అధికారులు ఎవరు.... మొదటగా రెవిన్యూ రెండవదిగా పోలీస్ ఇద్దరు అధికారులు . ఉన్నారు అంటే ఇద్దరికీ ముడుపులు అందుతున్నాయా... లేక ఒక్కరికే అందుతున్నాయా..ఒక్కరికే మియా మియా లు అందితే మిగిలి న ఆ. అధికారి అక్రమ ఇసుక రవాణా పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు.. అంటే ఇద్దరు కు అందవలసిన మియామీయాలు అందుతున్నాయి అనే మండల ప్రజలుకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు అనుకుంటా. ఇప్పటికైనా . జిల్లా ఉన్నత అధికారులు. ఇసుక మాఫియా కు అండదండలుగా ఉన్న అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని మండల ప్రజలు కోరుచున్నారు



# పోలీసులకు సమాచారం ఇవ్వండి

## నగర ఏసిపి రమణమూర్తి

**క్రైమ్ ఖమ్మం నవంబర్ 13 ప్రభాతవార్త**
ఖమ్మం నగరంలోని పత్తి మార్కెట్లో ఎలాంటి సమస్యలు తలెత్తిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని నగర అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్వి రమణమూర్తి కోరారు బుధవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రైతులతో మాటామంతి నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి కొనుగోలు రైతులు వ్యాపారాలతో సఖ్యతగా మెలిగి ఎలాంటి సమస్యలు రాకుండా క్రయవిక్రయాల్లో అప్రమత్తంగా ఉండాలని ఈ కార్యక్రమంలో త్రీటౌన్ సిఐ దోమల రమేష్ పాల్గొన్నారు

# పటిష్ట బందోబస్తు,,

## కమిషనర్ సునీల్ దత్

**క్రైమ్ ఖమ్మం నవంబర్ 13 ప్రభాతవార్త :**



ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 17 18 తేదీల్లో జరగనున్న గ్రూప్ త్రీ పరీక్షా కేంద్రాల వద్ద పక్కా వ్యూహం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు బుధవారం ఈ మేరకు కమిషనరేట్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్టు అమలులో ఉంటున్నాడు పేర్కొన్నారు భారతీయ నాగరిక సురక్ష సంహిత అమలులో భాగంగా పక్కా నిగా ఉంటుందని వివరించారు పరీక్షలు జరిగే 87 కేంద్రాల వద్ద 17 18 తేదీల్లో ఉదయం 6 నుంచి సాయంత్రం 6:00 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు పరీక్షా కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఐదుగురు మించి గుంపులు గుంపులుగా ఉండరాదు అని వివరించారు ఈ సందర్భంగా ఎలాంటి సభలుసమావేశాలు ప్రదర్శనలు మైకులు డీజేలతో ఊరేగింపులు ధర్నాలో ప్రచారాలు నిర్వహించరాదని హెచ్చరించారు పరీక్ష సమయాల్లో పరిసరాల్లో ఇంటర్నెట్ సెంటర్లు జిరాక్స్ షాపులు స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని కోరారు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటారన్నారు ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించా లన్నారు పరీక్షలు జరిగే తేదీల్లో ఎలాంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు చెప్పారు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీసు పెట్రోలింగ్ పార్టీలను నియమించామన్నారు ఎవరైనా నిబంధన లు నిఘాను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు

# గణపతి ఆలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళమిచ్చిన కొప్పుల చంద్రశేఖర్

**ఖమ్మం కల్చరల్, నవంబర్ 13, ప్రభాతవార్త:**
రామన్నపేటలోని మారుతీ నగర్లో స్వయంభు శ్రీ విజయ గణపతి మందిరం నిర్మాణానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రూ.50వేల విరాళం ఇచ్చి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. బుధవారం శ్రీ విజయ గణపతి మందిరం శంకుస్థాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ మేరకు ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు రూ.50వేలు అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని విఘ్నాలు తొలగించే ఆ వినాయక ఆలయ నిర్మాణానికి తన వంతుగా సాయం చేసే అవకాశం రావడం అదృష్టమని అన్నారు. భవిష్యత్తులోనూ తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు దిద్దుపూడి వెంకటేశ్వరరావు, నిరంజన్, నాయకులు నరేష్, సుదీర్, శ్రీనివాసరావు, వాస్తు సిద్ధాంతి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వరికి మద్దతు ధరతో పాటు బోనస్ తథ్యం

## అవకతవకలు సహించేది లేదు

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

*గూడూరు, నవంబర్ 13, ప్రభాతవార్త*



సన్న ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లించే మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా తమ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి తగిన లబ్ది పొందాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మండలంలోని గూడూరు, అయోధ్యాపురం, సీతానాగారం, లైన్‌తండా గ్రామాల్లో ఐకెపి, జీసిసిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని కొనగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, తేమశాతం తెలుసుకునే మిషిన్, అధునాతన ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఒకవేళ అకాల వర్షం కురిసినా రైతులు భయపడాల్సిన పని లేదన్నారు. కాంటా వేసిన ధాన్యాన్ని వెంటవెంటనే తరలించేందుకు కూడా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. తరుగు, దుమ్ము, ధూళి, తేమ పేరుతో కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేసినా, సీరియల్ తప్పి కాంటాలు పెట్టినా చర్యలు తప్పవన్నారు. ఇందుకొరకు అవసరమైన రిజిష్టర్లను కొనుగోలు కేంద్రాల్లో తప్పకుండా నిర్వహించాలన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎంతమాత్రం ఇబ్బంది పడవద్దనే ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ రైతు ఇబ్బందికి గురైనా తన దృష్టికి తేవాలన్నారు. గతంలో లేవీ పెట్టాల్సిన ధాన్యాన్ని పక్కదారి పట్టించిన మిల్లర్లను ఈ సారి బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగిందని, కనీసంగా పది శాతం బ్యాంకు గ్యారంటీ ఇచ్చిన మిల్లర్లకే ధాన్యం అప్పగించడం జరుగుతుందని అన్నారు. సన్నరకం సాగు చేసిన రైతులు తమ పంటలో ఏదైనా బెరికె వస్తే ఆ విత్తనాలు ఏ దుకాణంలో ఖరీదు చేసారో ఆ వివరాలతో పాటు రశీదులు తనకు అందజేస్తే వారికి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటానని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎల్ల నరేష్‌రెడ్డి, ఎడిఎ శ్రీనివాసరావు, డిఆర్‌డిఎ ఎపిడి జయశ్రీ, ఎంపిడిఓ వీరస్వామి, ఎపిఎం రవీందర్, ఎవో అబ్దుల్ మాలిక్, సిసిలు రమేష్, అయిలయ్య, వివిధ అధ్యక్షులు భాగ్యమ్మ, నూకల సునిత, దూడె కోమల, విఓఎలు భారతి, సుధాకర్, శారద, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, బీరం శ్రీపాల్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, బొల్లికొండ మధు, మాదాసి రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు ఎన్యుమరేటర్లను ఏర్పాటు చేయాలి

*గూడూరు, నవంబర్ 13, ప్రభాతవార్త*



నిర్దేశిత గడువులోగా సమగ్ర కుటుంబ సర్వే పూర్తి కావాలంటే అదనపు ఎన్యుమరేటర్లను నియమించాలని టిపిటిఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు ఈక ఆదినారాయణ కోరారు. సమగ్ర సర్వేకు సంబంధించి ఎదురవుతున్న ఇబ్బందులను తొలిగించాలని కోరుతూ బుధవారం ఎంపిడిఓకు తమ సంఘం పక్షాన వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఎన్యుమరేటర్లకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడం కొరకు అధికారుల నుండి ఒత్తిడి అధికంగా ఉందని, దీనికితోడు ఏరోజు సర్వే పూర్తి చేసిన పత్రాలను ఆరోజే అందజేయాలని కోరడం కూడా ఇబ్బందికరంగా ఉందని అన్నారు. ఒక ఎన్యుమరేటర్‌కు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయడం ఇచ్చిన గడువులోగా సాధ్యమయ్యే పరిస్థితి లేనందున 100 గృహాలకంటే ఎక్కువ కేటాయించిన ప్రతి ఎన్యుమరేటర్‌కు తోడు మరో ఎన్యుమరేటర్‌ను నియమించాలని, లేదంటే ఒక్కో ఎన్యుమరేటర్‌కు సర్వే చేసే కుటుంబాల సంఖ్యను తగ్గించాలని, అలా కాని తీరుకు సర్వే గడువునైనా పెంచాలని ఆయన డిమాండ్ చేసారు. ఏరోజు సర్వేకు సంబంధించిన పత్రాలను ఆరోజే అందజేయాలన్న షరతు వల్ల సర్వే ఖచ్చితత్వం కోల్పోయే అవకాశం ఉందని, ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి గండి ఉదయ్‌కిరణ్, శ్రీనవాస్, మహేందర్, మమత పాల్గొన్నారు.

# కేయూలో షెడ్యూల్ ట్రైబ్ జాతీయ కమిషన్ సభ్యుడి పర్యటన

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 13 ప్రభాతవార్త :*




కేయూలో షెడ్యూల్ ట్రైబ్ జాతీయ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ పర్యటన సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డితో కలిసి వీసీ కె.ప్రతాప్‌రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. ఈసందర్భంగా జాటోతు హుస్సేన్ విశ్వవిద్యాలయ బోధన బోధనేతర సిబ్బందితో సెనెట్‌హాల్‌లో వారివారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం క్యాంపస్‌లో ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి వివిధ విభాగాల డీన్‌లు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఉద్యోగుల సంఖ్య, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉన్న వసతులు, హాస్టల్, ల్యాబ్ ఇతర సౌకర్యాలు తెలుసుకున్నారు. ప్రతీ విద్యార్థి సంఘాలతో ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకోవాలన్నారు. పీజీ సెంటర్‌ల నిర్వహణను, బోధన ఉద్యోగుల ప్రమోషన్‌లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌డీ ప్రవేశాలలు రానివారి గురించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గత ఐదేళ్లగా వస్తున్న నిధులు వాటి ఖర్చు వివరాలు సమర్పించామన్నారు. అలాగే ఫెలోషిప్‌ల వివరాలు అడిగారు. నూతన నిర్మాణాలకు ప్రతిపాదనలు కోరారు. విశ్వవిద్యాలయ కాంపౌండ్ వాల్ పూర్తి చేసుకొని విద్యార్థులకు కావాల్సిన వసతుల కల్పనపై దిశానిర్దేశం చూపారు. అనంతరం వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి శాలువా, జ్ఞాపికతో జాటోతు హుస్సేన్, డా.పి.కళ్యాణిని సన్మానించారు. కార్యక్రమంలో డీన్‌లు, ప్రిన్సిపాల్‌లు, విభాగ అధిపతులు, అధికారులు, సహాయ రిజిస్ట్రార్‌లు పాల్గొన్నారు.

# సీపీఆర్ పై అవగాహన సదస్సు గంగారాం

*నవంబర్ 13 ప్రభాతవార్త*

ఈ మధ్యకాలంలో ఎక్కువగా గుండె సంబంధిత వ్యాధులు అస్వస్థ తో క్షణంలో కాలం చెల్లిస్తున్నారు అని దీని పై ప్రజలకు అవగాహన కలిగించాలని గంగారాం పిహెచ్ సి వైద్యురాలు డా., ప్రత్యూష గురువారం అవగాహన సదస్సుకు మండల ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా డా.,ప్రత్యూష మాట్లాడుతూ గురువారం ఆసుపత్రి ఆవరణంలో సీపీఆర్ అంటే ఏంటి అది తెలియక చాలామంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు సీపీఆర్ పై అవగాహన కల్పించుటకు పై అధికారుల ఆధ్వర్యంలో గంగారాం లో నిర్వహించబడును మండలంలోని యూత్ యువజన సంఘాలు ప్రజలు పాల్గొనగలరని ఆమె అన్నారు

# ఘనంగా కాళోజీ నారాయణరావు వర్ధంతి

## -నివాళులు అర్పించిన బీర్ల అయిలయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో పద్మ విభూషన్ కాళోజీ నారాయణ రావు 22వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... తెలంగాణ తొలి పొద్దు కాళోజీ నారాయణ రావు అని, తెలంగాణ వాడుక భాషలో రచనలు చేసి సాహిత్య రంగంలో విశేష కృషి చేశారని, తెలంగాణ భాషను యాసను ఆదరించాలని చెప్పినా ఆయన కవితలు ఇప్పుడుమనకుఆదర్శంగా మారాయని కొనియాడారు.




# స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

*గూడూరు, నవంబర్ 13, ప్రభాతవార్త*



కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన తమ స్నేహితుడి కుటుంబానికి తమ వంతు సాయమందించి చిన్ననాటి మిత్రులు తమ స్నేహభావాన్ని చాటుకున్న సంఘటన గూడూరులో జరిగింది. పట్టణానికి చెందిన తక్కెళ్లపల్లి మురళి అనారోగ్యంతో మృతి చెందగా 1995–96 విద్యా సంవత్సరానికి చెందిన ఆయన ఎస్‌ఎస్‌సి బ్యాచ్ మిత్రులు ఆయన కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు ముందుకొచ్చారు. ఇందులో భాగంగా తమ వంతు సాయంగా సేకరించిన రూ.16వేల నగదును మురళి కూతురుకు బుధవారం అందజేసారు. ఈ కార్యక్రమంలో నూకల సురేందర్, బోడ ఎల్లయ్య, దేసు నరేష్, రాయపురం సారయ్య పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖోఖోకు బబానోతు శివకుమార్

*కేసముద్రం, నవంబర్ 13, ప్రభాతవార్త*



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని విలేజ్ కేసముద్రం హైస్కూల్‌కు చెందిన బానోతు శివకుమార్ ఎంపికైనట్లు హెచ్‌ఎం చీకటి వెంకట్రామనర్సయ్య తెలిపారు. ఈనెల 6న వరంగల్‌లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన శివకుమార్ ఈనెల 15 నుండి మూడు రోజుల పాటు తాండూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. ఖోఖోలో శివకుమార్ తన ప్రతిభను ప్రదర్శించేలా తర్ఫీదునిచ్చిన పిడి కస్తూరి పద్మను, విద్యార్థి శివకుమార్‌ను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్‌లు ఈ సందర్భంగా అభినందించారు.

# వంద ఫీట్ల రోడ్డు నిర్మాణం వద్దు

*కేసముద్రం, నవంబర్ 13, ప్రభాతవార్త*



కేసముద్రంలోని అంబేడ్కర్ సెంటర్ నుండి విలేజ్ కేసముద్రం దర్గా వరకు ఉన్న రోడ్డు వంద ఫీట్ల రోడ్డుగా అభివృద్ధి చేసే పనులను నిలిపివేయాలని ఆరోడ్డుకు ఇరువైపుల ఉన్న వ్యాపారులు, గృహ యజమానులు విజ్ఞప్తి చేస్తూ స్థానిక వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేసారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిరువ్యాపారుల అడ్డాలు, గృహాలు నష్టపోకుండా ఉండే విధంగా వంద ఫీట్ల రోడ్డుగా కాకుండా 60 ఫీట్ల రోడ్డుగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేసారు. రోడ్డు అభివృద్ధి పనులు వల్ల నిరుపేద, మధ్యతరగతి వర్గాల కుటుంబాలే ఎక్కువగా నష్టపోయే అవకాశం ఉందని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి సానుకూలంగా స్పందించాలని, వంద ఫీట్ల రోడ్డు నిర్మాణం రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచ వెంకన్న, శ్రీనివాస్, స్వరూప, ఎల్లయ్య, బాషా, జావిద్ పాల్గొన్నారు.

# మండల కమిటీ ఎన్నికలో పాల్గొనాలి

*కేసముద్రం, నవంబర్ 13, ప్రభాతవార్త*



ఎమ్మార్పీఎస్ కేసముద్రం మండల కమిటీ ఎన్నికలు ఈనెల 16న నిర్వహించేందుకు నిర్ణయించినందున మండలంలోని మాదిగలందరూ పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్‌కుమార్ కోరారు. మండలంలోని కాట్రపల్లి గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను అనుసరించి రాష్ట్రంలో ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. కార్యక్రమంలో మరుగుండ్ల యాదగిరి, గుండెపాక సంజీవ, జల్లె యాకాంబ్రం, జల్లె వెంకన్న, జల్లె జాన్సన్, కాలేపాక వెంకన్న, జశ్వంత్ పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాత ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి

రహదారి ప్రమాదాలు నివారణకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రహదారి ప్రమాదాలు నివారణ చర్యలపై పోలీస్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, పీఆర్, రవాణా, వైద్య, మున్సిపల్, ఆర్టీసీ, సింగరేణి తదితర అధికారులతో జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2022 నుండి 2024 వరకు జరిగిన రహదారి ప్రమాదాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న 14 ప్రమాదకరమైన బ్లాక్ స్పాట్స్ గుర్తించామని అన్నారు. గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు నివారణకు పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించి తగురక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రమాదాలకు గురయ్యే ప్రధాన ప్రాంతాలైన స్కూల్ జోన్లు, రహదారి మలుపులు, జనసంచార రద్దీ ప్రాంతాల్లో రహదారి భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని సూచించారు. వాహనాలు మితిమీరిన వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నిరంతరం తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. సింగరేణి, కెటిపిపి మరియు ఇసుక రవాణా చేయు వాహనాలు అధికతోడు, వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలను కాపాడటం మన భాద్యతని, రోడ్డు భద్రత, నిబంధనలు, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించొచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి రహదారి భద్రతా చర్యలకు సహకరించడంతో వేగ నియంత్రణ చర్యలు పాటించాలని ఆయన సూచించారు. రహదారుల ప్రక్కన పెరిగిన చెట్లు కొమ్మలు వల్ల రహదారి కనిపించక ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉందని చెట్లు కొమ్ములు తొలగించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదాలలో గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం అందించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అత్యవసర సేవల ఫోన్ నంబర్లు కు కాల్ చేసే విధంగా 108, 100 నంబర్లు సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు నియంత్రణ చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. వాహనాలు రహదారుల వెంబడి పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోవర్ లోడ్ వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలు జరుగుతున్నాయని అలాంటి వారికి జరిమానా విధించాలని సూచించారు.ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో కాటారం భూపాలపల్లి డివిజన్లలో ఇప్పటి వరకు 17 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ లో శిక్షలు.పడినట్లు తెలిపారు. వాహనాలు వేగ నియంత్రణకు జిల్లా సరిహద్దుల్లో స్పీడ్ గన్స్ ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 2022 నుండి 2024 వరకు 723 రహదారి ప్రమాదాలు జరిగాయని వాటిలో 234 మంది ప్రాణాలు కోల్పోయారని, కొంతమందికి గాయాలైనట్లు తెలిపారు. తప్పుడు నంబర్లు వినియోగించే వాహనాలను, నంబర్లు లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. టిజి ఎండిసి అధికారులు పరిమితికి మించి ఇసుక లోడ్ చేయకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గుంతలు గుర్తించి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. రహదారుల. మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఫ్లెక్సీలను తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జాతీయ రహదారుల ఈ ఈ మనోహర్, ఆర్టిఓ సంధాని, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ థర్డ్ పరీక్షకు 5446మంది అభ్యర్థులు

### - పరీక్ష అరగంట ముందే పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేత

### -జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాలో గ్రూప్ థర్డ్ పరీక్షను పకడ్బందీగడా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని కలెక్టరేట్‌లో అదను కలెక్టర్ పింకేష్‌కుమార్ గ్రూప్ థర్డ్ పరీక్ష బయోమెట్రిక్ విధానంపై చీఫ్ సూపరింటెండెంట్‌లు, బయోమెట్రిక్ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 1364 గ్రూప్-3 పోస్టులకుకు గాను మూడుపేపర్ల వారీగా ఈనెల 17(ఆదివారం) ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు పేపర్-1 పరీక్ష ఉంటుందని, మధ్యాహ్నం 3గంటల నుంచి 5.30గంటల వరకు పేపర్-2 పరీక్ష, అలాగే 18న ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు పేపర్-3 పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 5446మంది అభ్యర్థులు 16పరీక్షా కేంద్రాల్లో గ్రూప్-3 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. అలాగే చీఫ్ సూపరింటెండెంట్‌లు 16మంది, డిపార్ట్మెంటల్ అధికారులు 16మంది, అబ్జర్వర్లు 16, ఫ్లయింగ్‌స్క్వాడ్‌లు నలుగురు, బయోమెట్రిక్ అధికారులు 43మంది, ఐడెంటిఫికేషన్ అధికారులు 55మంది నాలుగు రూట్లలో నలుగురు రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్షా సమయానికి 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. వందశాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా హాల్‌లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్‌షీట్‌పై ఇన్విజిలేటర్‌లు పరీక్షార్తులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్‌లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాకుల్లో తప్పులు లేకుండా నమోదు చేసేలా చూడాలని తెలిపారు.

**- అభ్యర్థులకు సూచనలు..:**

పరీక్షార్థులు హాల్‌టికెట్‌ను ఏ4 సైజ్ పేపర్‌లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్‌టికెట్‌పై అభ్యర్థులు తమ తాజా పాస్‌పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్‌లోడ్ చేసిన హాల్‌టికెట్‌పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపాల్ అటెస్ట్‌తో మూడుపాస్ పోర్టు ఫోటోలతోపాటు వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్‌కు అందించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, ఆభరణాలు ధరించరాదని సూచించారు. మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు బయోమెట్రిక్ విధానంపై అధికారులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. సమీక్ష సమావేశంలో కలెక్టరేట్ ఏవో మన్సూరి పాల్గొన్నారు.



# ధాన్యం తూకంలో తేడాలో రావొద్దు

### - సర్వేను విజయవంతం చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ధాన్యం తూకంలో తేడాలు రావద్దని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ హెచ్చరించారు. బుధవారం జిల్లాలోని కొడకండ్ల మండలంలోని కొడకండ్ల, ఎద్దునూతుల, నర్సింగాపురం, కడగుట్టతండా, పోలకొండ గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగులో కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కేంద్రంలోరైతులు ఆరబోసిన ధాన్యం తేమశాతాన్ని, కొనుగోళ్ల రిజిష్టర్‌లను పరిశీలించి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు ఉంటాయన్నారు. కేంద్రాల్లో సరిపడా గన్నిసంచులు, ప్యాడీ క్లీనర్‌లు, టార్పాలిన్‌లు, సరిపడా అందుబాటులో ఉండాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం తూకంలో తేడాలు లేకుండా కొనుగోలు చేయాలని కేంరద నిర్వాహకులకు సూచించారు. అనంతరం అదే మండలంలోని నర్సింగాపురం గ్రామ పరిధిలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి జాగ్రత్తగా నమోదు చేయాలని ఎన్యుమరేటర్‌లకు సూచించారు. జిల్లాప్రజలందరూ ఎటువంటి భయాలు పెటుకోకుండా ఈ సర్వేలో పూర్తి సమాచారంతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పరిశీలనలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అయ్యప్పదీక్షా మాలదారులకు అన్నప్రసాద వితరణ చేసిన ఎమ్మెల్యే

జనగామ టౌన్, నవంబరు 13 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలో అయ్యప్ప దీక్షా మాలదారులకు జనగామ





ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నప్రసాద వితరణ చేశారు. జిల్లాకేంద్రంలోని బాణాపురంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో 41రోజుల మండల దీక్షా మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డికి అయ్యప్ప దేవాలయ ప్రధాన అర్చకులు కాసోజు రాజేశ్వర చార్యులు ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# కందికొండ జాతరలో వైద్యసేవలు అందించాలి

### -డియంహెచ్‌వో మురళీధర్

కురవి,నవంబర్13,ప్రభాతవార్త:

కందికొండ జాతరలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. బుధవారం డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ ప్రమీల, స్థానిక వైద్యాధికారి విరాజితతో కలసి మండలంలోని కందికొండ జాతర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక



ఆరోగ్యకేంద్రంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకపౌర్ణమి రోజున ఉదయం నుండి సాయంత్రం జాతర ముగిసే వరకు వైద్యసేవలు అందించాలన్నారు. అత్యవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జాతరలో నాలుగు క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యాధికారులను, పారామెడికల్ సిబ్బందికి డ్యూటీలు వేసినట్లు తెలిపారు. అనంతరం జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. టార్గెట్‌లను పూర్తిచేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మినారాయణ, ప్రసాద్, శ్రీహరి, రామకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేను తనిఖీ చేసిన డీఎల్‌పివో

దుగ్గొండి, నవంబర్ 13, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని డీఎల్‌పివో రాజీవ్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావి లక్ష్మిపురం గ్రామాల్లో బుదవారం సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి స్థాయిలో సమాచారం తీసుకోవాలన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు నూనె వేణుప్రసాద్, కొండాయిల్‌రెడ్డి, ఎన్యూమనేటర్ శ్రీమాత, కారోబార్ ముస్కు రాజు తదితరులు పాల్గొన్నారు.